# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ | సంపుటి : 2 | సంచిక : 252 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | గురువారం 4 డిసెంబర్ 2025




## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

**మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం యోచిస్తోంది'**

**బీఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో మీరే ఆలోచించండి**

- "బీఆర్ఎస్ లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కూలేశ్వరమైపోయింది
- కాంగ్రెస్ హయాంలో కట్టిన ఎస్సారెస్పీ ఎలా ఉంది
- కేసీఆర్ హయాంలో రేషన్ కార్డు కావాలంటే దొర గడీ ముందు చేతులు కట్టి నిల్చోవాల్సిన పరిస్థితి
- ఆనాడు దొడ్డుబియ్యం ఇస్తే, మనం ఈరోజు 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం.

సిద్ధిపేట

రూ.262.78 కోట్లతో హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. 2001లో ఈ ప్రాంతం నుంచే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హుస్నాబాద్ ప్రజల అభిమానం మరవలేన న్నారు. "మీ ఓటుతో దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడి, కాంగ్రెస్ ప్రజాపాలనను తీసుకొచ్చిన రోజు డిసెంబర్ 3. మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేశాం. మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం యోచిస్తోంది" అని రేవంత్ చెప్పారు. "బీఆర్ఎస్ లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కూలేశ్వరమైపోయింది. కాంగ్రెస్ హయాంలో కట్టిన ఎస్సారెస్పీ ఎలా ఉంది. బీఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో మీరే ఆలోచించండి. దేశంలో భాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకూ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులే ఇవాళ వ్యవసాయ రంగాన్ని - మిగతా3లో




కొత్త ఫోన్‌లలో 'సంచార్ సాథీ'

## తప్పనిసరేం కాదు

- కేంద్ర టెలికామ్ విభాగం ప్రకటన
- సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు
- సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారు
- తప్పనిసరి చేయడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని తెలిపింది
- యాప్ తప్పనిసరి అని ఆదేశాలు ఇవ్వడం ద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి భావించామని వెల్లడి

## ప్రధానికి ఆహ్వానం

**ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ... గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానం**

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు ప్రధానికి ఆహ్వానం**

**కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయిన తెలంగాణ బృందం**

**మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీని కూడా సదస్సుకు ఆహ్వానిస్తున్న సర్కార్**



ఢిల్లీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాల్సిందిగా ప్రధానికి ఆయన ఆహ్వానం అందించారు. పార్లమెంట్ భవనంలో జరిగిన ఈ భేటీలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రేవంత్ వెంట ఉన్నారు. సుమారు అరగంటపాటు ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా.. డిసెంబర్ 8,9వ తేదీల్లో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. అలాగే.. రీజినల్ రింగ్ రోడ్డు, బెంగళూరు చెన్నై హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్, మెట్రో విస్తరణకు నిధులు ఇవ్వాలని సీఎం ప్రధానిని కోరినట్లు తెలుస్తోంది. అంతకు ముందు తెలంగాణ - మిగతా3లో



రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి

## క్షమాపణలు చెప్పాలి

- హిందూ దేవుళ్లను అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శ
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయని వ్యాఖ్య
- హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తుంచుకోండని హితవు

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్లను అవమానించేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు గాయపరిచేలా ఉన్నాయని అన్నారు. - మిగతా3లో



## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

- అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టిన జైశంకర్
- ఆంక్షలు విధిస్తే ఆ దేశ సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశముందని వ్యాఖ్య
- నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరుదేశాలకు ప్రయోజనమన్న జైశంకర్

## కోటి రూపాయల నంబర్ ప్లేట్ కథ కంచికి

- డబ్బు కట్టలేదని బిడ్డర్ ఆస్తులపై విచారణ
- హర్యానాలో రూ.1.17 కోట్లకు నంబర్ ప్లేట్ గెలుచుకున్న వ్యక్తి
- గడువులోగా డబ్బు చెల్లించడంలో విఫలం
- బిడ్డర్ సుధీర్ కుమార్ ఆస్తులపై విచారణకు ప్రభుత్వం ఆదేశం
- సాంకేతిక సమస్యలు, కుటుంబ సభ్యుల అభ్యంతరమే కారణమంటున్న బిడ్డర్
- నంబర్ ప్లేట్‌కు మళ్లీ వేలం నిర్వహించనున్న అధికారులు




## మునిసిపాలిటీలు విలీనం.. 'డ్రాఫ్ట్' తయారీలో లీనం

**ఆర్డినెన్స్ వచ్చాక.. మూడు రోజుల్లో నోటిఫికేషన్**

**జీహెచ్ఎంసీలో వార్డుల డీలిమిటేషన్‌కు అధికారుల పేపర్ వర్క్**

**ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణ**

**27 మునిసిపాలిటీల విలీనం నేపథ్యంలో..**




హైదరాబాద్

శివారు మునిసిపాలిటీలు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)లో విలీనమయ్యాయి.. అధికారులు డ్రాఫ్ట్ తయారీలో లీనమయ్యారు.. ఈ మేరకు వార్డుల పునర్విభజనకు రంగం సిద్ధమవుతోంది. జీహెచ్ఎంసీలో 20 మునిసిపాలిటీలు, 7 మునిసిపల్ కార్పొరేషన్ల విలీనానికి సంబంధించిన ఆర్డినెన్స్ వెలువడిన అనంతరం మూడు రోజుల్లోగా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కసరత్తు సాగుతోంది.. వార్డుల పునర్విభజనపై ప్రజల అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం అధికారులు తుది నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. విలీనమవుతున్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు ఉన్న ప్రాంతాన్ని ఇప్పటికే తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీక్యూర్)గా పిలుస్తున్నారు. అయితే దానికి చట్టబద్ధత కల్పించేందుకూ కసరత్తు చేస్తున్నారు. ఔటర్ రింగ్‌రోడ్ వరకు ఉన్న ప్రాంతాన్ని ఇకపై టీక్యూర్‌గానే వ్యవహరించనున్నారు. ఈ పరిధిలో - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

- ఐదుగురు మావోయిస్టులు మృతి
- బస్తర్ డివిజన్ లోని అటవీ ప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్
- మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు చోటు

# ఇక మొత్తం నాలుగు బ్యాంకులే

**ముంబై :** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసింది. అప్పట్లో కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టించింది.. ఇప్పుడిక మళ్లి విడత విలీన ప్రక్రియకు కేంద్రం సిద్ధమవుతున్న తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక అసలైన అంతరార్థం ఏంటనేది సామాన్యులకు అంతు పట్టకుండా ఉంది. ప్రస్తుతం మన దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు 12 వరకు ఉన్నాయి. వీటి సంఖ్యను నాలుగు వరకు తగ్గించాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా నాలుగు పెద్ద బ్యాంకులుగా మారుస్తామని చెబుతోంది.. ఇకపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా ? యూనియన్ బ్యాంకులు మాత్రమే ఉంటాయని తెలుస్తోంది. మిగతా బ్యాంకులను వీటిలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంకు విలీనం. గతంలో యూనియన్ బ్యాంకులో ఆంధ్ర బ్యాంకు విలీనమైంది. ఇప్పుడు కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంక్ విలీనం అయ్యే అవకాశం కనిపిస్తోంది. వీటికింద ఇండియన్ బ్యాంకు, యూకో బ్యాంక్ లను తీసుకొస్తారని ప్రచారం జరుగుతుంది. తద్వారా ఏర్పాటయ్యే పెద్ద బ్యాంకు తోపాటు, వచ్చే రోజుల్లో కేవలం ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లను మాత్రమే కొనసాగించే ఆలోచనలో కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఇతర మధ్య తరహా ప్రభుత్వ రంగ బ్యాంకులైన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లో విలీనం చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పంజాబ్ అండ్ సింధు బ్యాంకుపై ఇప్పటివరకు కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇప్పటికైతే




విలీనం గురించి చర్చలు మాత్రమే జరుగుతున్నాయి. ఆర్థిక మంత్రి ఆమోదం కోసం ఫైల్ పంపించిన తర్వాత.. అక్కడి నుంచి అనుమతి అనేది లభించిన తర్వాత.. క్యాబినెట్ సెక్రటేరియట్ లో ఉన్నతాధికారుల అభిప్రాయాలను తీసుకుంటారు. ఆ తర్వాత ప్రధాన కార్యాలయం వరకు పంపిస్తారు. మార్కెట్లను నియంత్రించే సెబీ పరిశీలనకు కూడా ఈ ఫైల్ వెళ్తుంది. ఇవన్నీ ఓకే అయితే వచ్చే ఏడాది విలీన ప్రక్రియ పూర్తవుతుంది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత విలీన ప్రక్రియలో 27 నుంచి 12 వరకు బ్యాంకుల సంఖ్యను తగ్గించారు. బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేయడం.. కార్యాలయాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం.. అంతర్జాతీయంగా పోటీని పెంచడం వంటి వాటి ద్వారా బ్యాంకుల విలీన ప్రతిపాదనను ఆర్థిక శాఖ రూపొందించినట్లు తెలుస్తోంది.. పెద్ద బ్యాంకులుగా ఏర్పాటు చేయడం వల్ల ఖాతాదారుల్లో కూడా విశ్వసనీయత పెరుగుతుందని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు.

# మారని పాకిస్తాన్ వక్రబుద్ధి

## వరద బాధితులకు ఎక్సపైర్ ఫుడ్

**లాహోర్ :** పాకిస్థాన్ చిల్లర పనులకు అంతేలేకుండా పోతుంది. భారతదేశంపై నిత్యం అసత్యాలతో కూడిన వ్యాఖ్యలు చేసే పాకిస్థాన్.. తమ దేశంలో పరిస్థితులు దిగజారుతున్నా సరిచేసుకొనే ప్రయత్నం చేయడం చేయడం లేదు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నా.. ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ భారతదేశంపై దాడులకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే, తాజాగా.. పాకిస్థాన్ తనకు అలవాటుగా మారిన చిల్లర పనులతో ప్రపంచ దేశాల ముందు పరువు పోగొట్టుకుంది.దిత్వా తుపాను ఇటీవల శ్రీలంకలో విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ తుపాను కారణంగా ఆ దేశం అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా 350మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. దాదాపు 11.18లక్షల మందిపై విపత్తు ప్రభావం పడిందని శ్రీలంక పేర్కొంది. దిత్వాతో భారీ నష్టపోయిన శ్రీలంకను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకొస్తున్నాయి. భారతదేశం కూడా శ్రీలంకకు అండగా నిలిచింది.శ్రీలంకలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ఆపదలో ఉన్నవారిని రక్షిస్తున్నాయి. ఆపరేషన్ సాగర్ బంధు పేరిట శ్రీలంకలో భారత్ సహాయక చర్యలు నిర్వహిస్తోంది. అంతేకాక.. తమ వంతుగా ఆహారం, వైద్య సామగ్రి, అత్యవసర సదుపాయాలను శ్రీలంకకు అందిస్తోంది.దిత్వా తుపాను ప్రభావంతో వణుకుతున్న శ్రీలంక కు భారత్ తో పాటు పాకిస్థాన్ సాయం అందించింది. అయితే, పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సింది పోయి.. వారికి గడువు ముగిసిన వస్తువులను సాయంగా పంపించిందనే వార్తలు వస్తున్నాయి. వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్




అవుతున్నాయి. శ్రీలంక అధికారులు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

పాకిస్థాన్ హైకమిషన్ సోషల్ మీడియాలో స్వయంగా పంచుకున్న కొలంబోకు వెళ్లే సహాయ ప్యాకేజీలపై గడువు తేదీ ఇప్పటికే ముగిసినట్లుగా ఉంది. దీంతో పాకిస్థాన్ తీరుపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీలంకకు సాయంగా ఆహారం, ఔషదాలను పాకిస్థాన్ పంపించింది. ఇవి కొలంబోకు చేరుకున్న విషయాన్ని తెలయజేస్తూ శ్రీలంకకు పాకిస్థాన్ ఇప్పుడు ఎప్పుడూ అండగా ఉంటుంది అని ముద్రించిన ప్యాకెట్లను శ్రీలంకలోని పాకిస్థాన్ హై కమిషన్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

ఆ ప్యాకెట్లపై గడువు తేదీ 2024 అక్టోబర్ లోనే ముగిసినట్లు తెలిసింది. వీటిని గమనించిన శ్రీలంక అధికారులు.. ఈ విషయాన్ని పాకిస్థాన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పాకిస్థాన్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పాకిస్థాన్ పొరుగుదేశాలకు అందించే సహాయంలోనూ చిల్లర పనులకు పాల్పడటంతో ప్రపంచ దేశాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ.. బీజేపీ ఎంపీలకు ప్రధాని కీలక సూచనలు



వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాంతో ఎస్ఐఆర్ నిర్వహణపై బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హతలేని వారిని తొలగించడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఎంపీలను ప్రధాని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని మోదీ సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు ప్రచురితమయ్యాయి. అదేవిధంగా 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండానే విపక్షాల ట్రాప్‌లో పడవద్దని ఎంపీలను హెచ్చరించారు. అదేవిధంగా ఆ రాష్ట్రంలో బీజేపీ ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని, 2021లో ఆ సంఖ్య 65కు చేరిందని చెప్పారు. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలను కోరారు. కాగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### 2028లో భారతీయ అంతరిక్ష స్టేషన్




2028 సంవత్సరం నాటికి స్పేస్ లో "భారతీయ అంతరిక్ష స్టేషన్" ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్రం ప్రభుత్వం తెలిపింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతోనే దీని నిర్మాణం చేపడుతున్నామని పార్లమెంటులో బుధవారం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేందర్ సింగ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి తొలి మాడ్యూల్ ప్రక్రియ సజావుగా సాగుతుందని పేర్కొన్నారు. భారతీయ అంతరిక్ష స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని కేంద్రమంత్రి జితేందర్ సింగ్ తెలిపారు. దీనికి సంబంధించిన కీలమైన డిజైన్ మైల్ స్టోన్ ను ఇస్రో పూర్తిచేసిందన్నారు. దీని నిర్మాణం పూర్తయితే భారత వ్యోమగాములు అంతరిక్ష ప్రయాణం, సాంకేతిక ప్రయోగాలు, పరిశోధనలు చాలా సులభతరమైతాయని వారు పేర్కొన్నారు. 2024 సెప్టెంబర్ 1న భారతీయ అంతరిక్ష స్టేషన్ మ్నొదటి మాడ్యుల్ నిర్మాణానికి పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీనికి రూ.20,193 కోట్ల నిధులు కేటాయించగా 2028 వరకూ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. 2035 నాటికి ఇది పూర్తిస్థాయిలో సేవలు అందించే అవకాశం ఉంది. భారతీయ అంతరిక్ష స్టేషన్ ఏర్పాటు పూర్తయితే అమెరికా, రష్యా, చైనా దేశాల తర్వాత స్పేస్ లో స్వంత అంతరిక్ష స్టేషన్ కలిగిన నాలుగవ దేశంగా భారత్ రికార్డు సృష్టిస్తుంది.

### కొత్త ఫోన్‌లలో 'సంచార్ సాథీ' తప్పనిసరేం కాదు

కొత్తగా తయారయ్యే మొబైల్ ఫోన్లలో 'సంచార్ సాథీ యాప్‌ను ముందుగానే ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరేం కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. యాప్‌ను తప్పనిసరి చేస్తూ గతంలో జారీచేసిన ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్లు బుధవారం భారత టెలికామ్ విభాగం ప్రకటించింది. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీచేసింది. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే చర్య అని విపక్షాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఎవరితో సంప్రదించకుండా నియంతృత్వంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ప్రభుత్వ ఆదేశాల తర్వాత స్వచ్ఛందంగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య పదింతలు పెరిగిందని, తమ లక్ష్యం కూడా ఇదేనని కేంద్రం తాజా ప్రకటనలో పేర్కొన్నది. సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారని, తప్పనిసరి చేయడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని తెలిపింది. యాప్ తప్పనిసరి అని ఆదేశాలు ఇవ్వడం ద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి భావించామని వెల్లడించారు. గడిచిన ఒక్కరోజులో ఆరు లక్షల మంది యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నారని, ఇది దాదాపు పదింతల పెరుగుదల అని కేంద్రం తెలిపింది. సంచార్ సాథీకి ఆదరణ పెరిగిన నేపథ్యంలో ముందస్తు ఇన్‌స్టలేషన్‌ను తప్పనిసరి చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించిందని టెలికామ్ విభాగం తన ప్రకటనలో పేర్కొన్నది.

### వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి



పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు. చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు. గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు.

### ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..



ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది బుధవారం ఉదయం బస్తర్ డివిజన్ లోని అటవీ ప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. అక్కడ మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలి వద్ద భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది.

### కోటి రూపాయల నంబర్ ప్లేట్ కథ కంచికి




హర్యానాలో ఓ ఫ్యాన్సీ నంబర్ ప్లేట్‌ను రికార్డు స్థాయిలో రూ.1.17 కోట్లకు వేలంలో గెలుచుకుని, ఆ తర్వాత డబ్బు చెల్లించడంలో విఫలమైన వ్యక్తిపై అక్కడి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. బిడ్డర్ ఆస్తులు, ఆదాయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని రవాణా శాఖను ఆదేశించినట్లు మంత్రి అనిల్ విజ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే... నవంబర్ 26న '%ఎ=88దీ%8888' అనే నంబర్ ప్లేట్‌కు ఆన్‌లైన్‌లో వేలం జరిగింది. రూ.50,000 కనీస ధరతో ప్రారంభమైన ఈ వేలంలో రోములస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అయిన సుధీర్ కుమార్ అత్యధికంగా రూ.1.17 కోట్లకు బిడ్ దాఖలు చేసి దక్కించుకున్నారు. అయితే, ఈ నెల 1వ తేదీతో డబ్బు చెల్లించేందుకు గడువు ముగిసినా ఆయన స్పందించలేదు. కేవలం రూ.11,000 సెక్యూరిటీ డిపాజిట్‌ను వదులుకున్నారు. ఈ వ్యవహారంపై హర్యానా రవాణా శాఖ మంత్రి అనిల్ విజ్ తీవ్రంగా స్పందించారు. "వేలంలో పాల్గొనడం ఓ హాబీ కాదు, అదొక బాధ్యత. ఆర్థిక స్థోమత లేకుండా వేలంలో ధరలను పెంచే వారిని నిరోధించడానికే ఈ చర్యలు తీసుకుంటున్నాం. సుధీర్ కుమార్ ఆస్తులపై విచారణ జరిపి, అవసరమైతే ఆదాయపు పన్ను శాఖకు కూడా లేఖ రాస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు సుధీర్ కుమార్ స్పందిస్తూ.. సాంకేతిక సమస్యల వల్ల డబ్బు జమ చేయలేకపోయానని తెలిపారు. ఒక నంబర్ ప్లేట్ కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడానికి తన కుటుంబ సభ్యులు అంగీకరించడం లేదని, వారితో చర్చిస్తున్నట్లు చెప్పారు. అధికారులు మాత్రం ఈ నంబర్ ప్లేట్‌ను మళ్లీ వేలానికి ఉంచనున్నట్లు ప్రకటించారు.

# మాట నెగ్గించుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**నల్గొండ :** మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్యం షాపుల నిర్వహణపై తనదైన శైలిలో కొన్ని షరతులు విధించిన సంగతి తెలిసిందే. ఊరి చివరనే మద్యం షాపులు, మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే అమ్మకాలు, పర్మిట్ రూములకు సాయంత్రం 6 గంటల తర్వాతే అనుమతి వంటి సూచనలు చేశారు. తాజాగా మద్యం దుకాణాలు గెలుచుకున్న షాపు యజమానులు.. ఇప్పుడు వాటిని అమలు చేస్తున్నారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యే మాట నెగ్గిందని చర్చించుకుంటున్నారు. అన్ని చోట్లా ఇలానే ఉంటే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. నిత్యం ఏదో ఒక అంశం మీద స్పందిస్తూ వార్తల్లో నిలుస్తుంటారు. ఈక్రమంలో గతంలో మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వైన్ షాపులు దక్కించుకున్న వారు.. గ్రామానికి చివర మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని.. అలానే ఉదయం నుంచే వైన్స్ తెరవద్దని.. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. దీనితో పాటుగా.. అసలు పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వొద్దని.. ఒకవేళ ఇవ్వాల్సి వస్తే.. సాయంత్రం ఆరు గంటల తర్వాతే వాటిల్లోకి అనుమతివ్వాలని సూచించిన సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో పెద్ద గందరగోళమే చెలరేగింది. కానీ ఈ అంశంలో రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారు. మద్యం షాపుల నిర్వహణలో ఆయన సూచనలు అమలు చేస్తున్నారు దుకాణాదారులుమునుగోడు నియోజకవర్గంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వైన్స్ యజమానులు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు ఊరి బయటే మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. అలానే ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం విక్రయాలు మొదలుపెడుతున్నారు. సాయంత్రం 6 గంటలకు పర్మిట్‌రూంలోకి అనుమతి ఇస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారని కామెంట్ చేస్తున్నారు స్థానికులు. అన్ని గ్రామాల్లో ఇదే అనుసరిస్తే.. చాలా బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. మునుగోడు నియోజకవర్గంలోని మద్యం దుకాణాల యజమానులతో కీలక భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మద్యం షాపు ఓనర్స్‌కు కీలక సూచనలు చేశారు. బెల్ట్ షాపులు నిర్వహించొద్దని, సిండికేట్ ఏర్పడకూడదని.. ఊరి చివరే మద్యం అమ్మకాలు జరపాలని.. అలానే పర్మిట్‌రూంలకు పర్మిషన్ ఇవ్వొద్దని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వారికి సూచించిన సంగతి తెలిసిందే. అనంతరం మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. హైదరాబాద్‌లోని తన నివాసంలో ప్రత్యేక భేటీ నిర్వహించారు. ఆయన పెట్టిన కండీషన్లకు మద్యం దుకాణాదారులు, వ్యాపారులు ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఊరి బయటే మద్యం షాపులను ఏర్పాటు చేయగా.. తాజాగా సోమవారం వాటిని ప్రారంభించారు. అలానే ఎమ్మెల్యే సూచించనట్లుగానే మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతనే మద్యం విక్రయాలు ప్రారంభించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్‌కు కేంద్రం నిధులు



**వరంగల్ :** వరంగల్‌ను రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో భాగంగా.. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కేంద్ర ప్రభుత్వం నిధులను వేగవంతం చేస్తోంది. ఇప్పటికే రూ.30 కోట్లు రాష్ట్రానికి అందజేయగా.. త్వరలో మరో రూ.30 కోట్లు ఇస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రూ.1,700 కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్న ఈ పార్కులో.. ఎవర్ టాప్ టెక్స్ అనే కొరియా కంపెనీ రూ.1,100 కోట్లు పెట్టుబడి పెట్టి 12 వేల మందికి ఉపాధి కల్పించనుంది. ఈ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా స్థానిక యువతకు.. ముఖ్యంగా మహిళలకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్న వరంగల్ జిల్లా రూపురేఖలను మార్చే శుభవార్త ఇది. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. దేశంలోని అతిపెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఒకటైన ఈ మెగా టెక్స్‌టైల్ పార్కు పనులు వేగవంతం కావడంపై ఓరుగల్లు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ పీఎం-మిత్ర పథకం కింద ఎంపికైన దేశంలోని 7 మెగా టెక్స్‌టైల్ పార్కుల్లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఒకటి. ఈ ప్రాజెక్టు పురోగతిపై కేంద్ర మంత్రి సమీక్ష నిర్వహించారు. మొత్తం రూ. 200 కోట్ల వ్యయంతో ఈ మెగా టెక్స్‌టైల్ పార్కు నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి తొలి విడతగా రూ. 30 కోట్లు అందజేయగా.. త్వరలోనే మరో రూ. 30 కోట్లు కేటాయిస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లాలోని గీసుకొండ మండలం శాయంపేట, సంగెం మండలం చింతపల్లి గ్రామాలలో సుమారు 2 వేల నుండి 3 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్కును ఏర్పాటు చేస్తున్నారు.భూసేకరణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని మంత్రి పేర్కొన్నారు. ఈ పార్కు ద్వారా మొత్తం రూ. 1,700 కోట్ల పెట్టుబడులు వస్తాయని.. తద్వారా 12,500 మందికి పైగా స్థానిక యువతకు.. ముఖ్యంగా మహిళలకు ఉపాధి లభిస్తుందని అంచనా. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో విజయం సాధించింది. ఎవర్ టాప్ టెక్స్ అనే దక్షిణ కొరియా కంపెనీ ఈ పార్కులో ఏకంగా రూ. 1,100 కోట్ల మేర భారీ పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందం చేసుకుంది.ఈ పెట్టుబడితో 11 వేల మందికి ఉపాధి కల్పిస్తామని కంపెనీ హామీ ఇచ్చింది. ఇది ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రాజెక్టు కావడంతో... దీని నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, మౌలిక సదుపాయాల సంస్థ పర్యవేక్షిస్తుంది. ఈ పార్కులో పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి అన్ని రకాల అత్యాధునిక మౌలిక వసతులను (రోడ్లు, విద్యుత్, నీరు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు) కల్పిస్తున్నారు.యంగ్ వన్ కార్పొరేషన్ కంపెనీ ఇప్పటికే ఈ పార్కులో తన వాణిజ్య ఉత్పత్తిని (2025 అక్టోబర్ నుండి) ప్రారంభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించి పార్కు భూమిపూజ చేయించాలనే ఉద్దేశంతో ఉన్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వరంగల్ ఆర్థిక దశను పూర్తిగా మార్చనుంది.

# టీచర్లకు ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్



**హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమయపాలన, హాజరుపై విద్యాశాఖ కఠిన చర్యలు చేపట్టింది. ముఖ గుర్తింపు హాజరు విధానం అమలుతో పాటు, నెల రోజుల పాటు సెలవు లేకుండా గైర్హాజరైన వారిని శాశ్వతంగా తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. దీర్ఘకాలికంగా విధులకు హాజరు కాని వారిపైనా చర్యలు తీసుకోనున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కొందరు ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం, ఇష్టానుసారంగా సెలవులు పెట్టడంపై పాఠశాల విద్యాశాఖ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ముఖ గుర్తింపు హాజరు (ఈఖీా) విధానం అమలులోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయుల హాజరు, అనధికారిక గైర్హాజరు వివరాలపై విద్యాశాఖ దృష్టి సారించింది. పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ సోమవారం డీఈవోలతో ఆన్‌లైన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఒక ఉపాధ్యాయుడు అధికారికంగా సెలవు పత్రం ఇవ్వకుండా, చెప్పా పెట్టకుండా నెల రోజులపాటు విధులకు గైర్హాజరైతే వారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి అని డీఈవోలకు సూచించారు. వాస్తవానికి ఒక్క రోజు అనధికార గైర్హాజరుపైనా చర్యలు తీసుకోవచ్చు. అయినప్పటికీ ఉపాధ్యాయులు అనారోగ్యం లేదా ప్రమాదం వంటి సాకులు చెప్పి కోర్టుల్లో కేసులు వేసే అవకాశం ఉన్నందున.. నెల రోజుల గడువు తర్వాత షోకాజ్ నోటీసులు జారీ చేసి విచారణ జరిపి తొలగించాలని నిర్ణయించారు. తొలగింపు వివరాలను గెజిట్‌లో కూడా ప్రచురించాలని ఆదేశించారు. గత ఆగస్టు నుంచి అమలులో ఉన్న విధానం ద్వారా టీచర్లు పాఠశాలకు వచ్చిన, వెళ్లిపోయిన సమయం కచ్చితంగా నమోదవుతోంది. ఇప్పటివరకు కేవలం హాజరు అయ్యారా లేదా అనే దానిపైనే దృష్టి పెట్టగా.. ఇకనుంచి ఆలస్యంగా వచ్చే ఉపాధ్యాయులపైనా చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. అమలుతో కొంత ఆలస్యంగా వస్తా.., ముందుగా వెళ్తా.. అని అడిగే మొహమాటాలు హెచ్‌ఎంలకు తప్పాయని, భవిష్యత్తులో సమయపాలనపై మరింత పకడ్బందీగా చర్యలు ఉంటాయనే భావన ఉపాధ్యాయుల్లో ఏర్పడిందని గెజిటెడ్ హెచ్‌ఎంలు చెబుతున్నారు.దీర్ఘకాలిక సెలవులు తీసుకొని, వాటిని పొడిగించుకోకుండా ఒకటి, రెండేళ్ల పాటు విధులకు హాజరు కాని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. ఎక్కువగా విదేశాల్లోని తమ పిల్లలు లేదా భాగస్వాముల వద్దకు వెళ్లేందుకే ఈ సెలవులు తీసుకుంటున్నారు. అలాంటి వారిని గత రెండేళ్లలో సుమారు 50 మందిని విద్యాశాఖ ఉద్యోగం నుంచి తొలగించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని దాదాపు 24 వేల పాఠశాలల్లో 1.15 లక్షల మంది టీచర్లు పనిచేస్తుండగా.. వీరిలో 6,100 మంది డిప్యుటేషన్లపై ఇతర విభాగాల్లో ఉన్నారు. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్న మిగిలిన ఉపాధ్యాయులను కూడా గుర్తించి తొలగింపు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు డీఈవోలను ఆదేశించారు. ఈ కొత్త నిబంధనల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, హాజరు మెరుగుపడుతుందని విద్యాశాఖ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## మునిసిపాలిటీలు విలీనం.. 'డ్రాఫ్ట్' తయారీలో లీనం

-మొదటిపేజీ తరువాయి

జనాభా దాదాపు 1.30 కోట్ల మంది ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. విలీనమైన మునిసిపాలిటీలు సహా జీహెచ్‌ఎంసీలోని అన్ని వార్డుల్ని డీలిమిటేషన్ చేసే పేపర్ వర్క్ దాదాపుగా పూర్తయింది. విలీనం, వార్డుల పునర్విభజనకు సంబంధించి చట్టపరంగా ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. విలీనమయ్యాక సైతం పరిపాలన వ్యవస్థ వార్డులు, సర్కిళ్లు, జోన్లుగానే ఉంటుంది.

**ప్రస్తుతానికి జీహెచ్‌ఎంసీ వరకే బడ్జెట్**

ప్రతియేటా రాబోయే ఆర్థిక సంవత్సరానికి దాదాపు నాలుగైదు నెలల ముందుగానే జీహెచ్‌ఎంసీ (%+ఎవీజ%) బడ్జెట్‌ను రూపొందించడం ఆనవాయితీ. ప్రస్తుతం కొత్తగా 27 స్థానిక సంస్థలు జీహెచ్‌ఎంసీలో విలీనమవుతున్నందున వాటిల్లోనూ పనులు చేయాల్సింది జీహెచ్‌ఎంసీయే. కొత్త బడ్జెట్‌ను పాలకమండలి ఆమోదించిన తర్వాత ప్రభుత్వానికి నివేదిస్తారు. జీహెచ్‌ఎంసీ పాలకమండలిని ఎన్నుకున్నది జీహెచ్‌ఎంసీ పరిధిలోని 150 వార్డుల వరకే. ఇప్పుడు కొత్తగా కలిసే స్థానిక సంస్థలకు నిధులు కేటాయించే అధికారం పాలకమండలికి సాంకేతికంగా లేదు. ఈనేపథ్యంలో ఇప్పటికైతే ప్రస్తుతం జీహెచ్‌ఎంసీ వరకే కొత్త బడ్జెట్‌కు అధికారులు రూపకల్పన చేశారు.

విలీనమైనవాటికి మరో రకంగా.. కొత్తగా విలీనమయ్యే వాటికి సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతి పొందడమో, మరో రకంగానో చట్టబద్ధమైన ఇబ్బందుల్లేకుండా కేటాయింపులు చేయనున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. ప్రస్తుత పాలకమండలి గడువు వచ్చే ఫిబ్రవరి 10వ తేదీతో ముగిసిపోతుంది. ఆ తర్వాత తగిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

కొత్త బడ్జెట్‌కు సంబంధించిన కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ప్రారంభం కావడం తెలిసిందే. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురు కానందున, ఇప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారో వేచి చూడాల్సిందే. ప్రస్తుతం 27 స్థానిక సంస్థలు కలిసినా జీహెచ్‌ఎంసీ ఒకటిగానే ఉంటుంది. జీహెచ్‌ఎంసీని విభజించాలనుకుంటే కొంతకాలం తర్వాతే ఆ పని జరగనుందని సంబంధిత అధికారులు తెలిపారు.

## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

-మొదటిపేజీ తరువాయి

గతంలో కేసీఆర్ హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణలో రైతులకు ఒక న్యాయం, పారిశ్రామికవేత్తలకు మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కాదని పారిశ్రామికవేత్తలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. హిల్ట్ పాలసీని హడావుడిగా తీసుకు వచ్చారని మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు హిల్ట్ పేరుతో నగరంలో 9 వేల ఎకరాల్లో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే జరగబోయే పరిణామాలను ముఖ్యమంత్రి అంచనా వేశారా అని నిలదీశారు. హైదరాబాద్ నగరాన్ని మరో బెంగళూరుగా మార్చాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య కారణంగా పెట్టుబడులు వెనక్కి వెళ్లాయని గుర్తు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌ను కూడా అదే స్థితికి తీసుకురావాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో తాను ఏకైక మేధావినని గతంలో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, ఇప్పుడు మరొక మేధావి రేవంత్ రెడ్డి వచ్చారని విమర్శించారు.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాయి. ఇవాళ తెలంగాణా వరి దిగుబడుల్లో నంబర్ వన్ స్టేట్‌గా నిల్చింది. కేసీఆర్ హయాంలో రేషన్ కార్డు కావాలంటే దొర గడీ ముందు చేతులు కట్టి నిల్చోవాల్సిన పరిస్థితి. ఆనాడు దొడ్డుబియ్యం ఇస్తే, మనం ఈరోజు 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. ..మీ పక్కన్నే గజ్వేల్, మరోవైపు సిద్ధిపేట, ఇంకోవైపు సిరిసిల్ల ఉన్నాయి. వాటిని దేవుళ్లేమైనా పాలిస్తున్నారా..?. ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయిగానీ, ఇక్కడి గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదో మీరు ఆలోచించాలి. ఇక్కడ ఓ ఆదర్శ గ్రామం అని చెప్పి చిన్నముల్కనూరును నాడు కేసీఆర్ ఏం చేశాడో మీకు తెలుసు. మేం వాళ్లలా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయం, అభివృద్ధి చేసి చూపిస్తాం. అందుకే మంత్రి పొన్నం నా ముందు పెట్టిన అన్ని విజ్ఞప్తులకూ నిధులందిస్తామని హామీ. ఆ సర్కార్ లో ఎవ్వరికీ పదేళ్లల్లో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు రాలేదు. కానీ, మేం ఇందిరమ్మ ఇళ్లు కట్టి చూపిస్తాం. ఇవాళ మంచి ప్రభుత్వముంటే అభివృద్ధి, సంక్షేమం ఎలా ముందుకెళ్తాయో, గ్రామాల్లో కూడా మంచి సర్పంచ్‌ను ఎన్నుకుంటేనే మీ గ్రామాల అభివృద్ధి జరుగుతుంది. కాబట్టి మంచివాళ్లను సర్పంచులుగా ఎన్నుకోండి. వీలైనంతగా ఏకగ్రీవం చేసుకునే యత్నం చేయాలని పిలుపునిచ్చిన సీఎం రేవంత్.. సర్పంచులు కిరికిరిగాళ్లు వస్తే గ్రామాలు తిరోగమనం పడతాయంటూ వ్యాఖ్యానించారు.

## ప్రధానికి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

ఎంపీలతో కలిసి సీఎం రేవంత్ బృందం.. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్వినీ వైష్ణవ్‌లను కలిసింది. సదస్సుకు రావాల్సిందిగా కేంద్ర మంత్రులకు ఆహ్వానం అందించింది. ప్రధానితో భేటీ అనంతరం కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీల బృందం కలిసింది. రాష్ట్ర రాజకీయాలతో పాటు సదస్సు గురించి వీళ్ల మధ్య చర్చ జరిగినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## మాటలు వక్రీకరించొద్దు.. టీ నేతలకు జనసేన స్వీట్ వార్నింగ్

**హైదరాబాద్ :** పల్లె పండుగ 2.0' లో భాగంగా కోనసీమ లోని రాజోలు నియోజకవర్గం లో రీసెంట్ గానే పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కోన సీమ కొబ్బరి చెట్లను చూసి తెలంగాణ జనాలు దిష్టి పెడుతున్నారు, అందుకే అవి ఎండిపోతున్నాయి అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు రేపాయి. ఎక్కడ చూసినా దీని గురించే చర్చ. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలను అవమానించాడని , తక్షణమే ఆయన క్షమాపణలు చెప్పాలని ముందుగా ఃఖీా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఇక నేడు తెలంగాణ మంత్రులు ఒక్కొక్కరుగా మీడియా ముందుకొచ్చి పవన్ కళ్యాణ్ పై తీవ్రమైన విమర్శలు చేస్తూ, నీ సినిమాలను తెలంగాణ లో ఆడనివ్వం, మర్యాదగా క్షమాపణలు చెప్పు అంటూ డిమాండ్ చేశారు. సాక్ష్యాత్తు సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి కూడా పవన్ కళ్యాణ్ కి ఇలాంటి వార్నింగ్ ఇచ్చాడు. అయితే పవన్ కళ్యాణ్ దీనిపై స్పందిస్తాడా లేదా? , క్షమాపణలు చెప్తాడా లేదా అని అనుకుంటున్న సమయం లో కాసేపటి క్రితమే సోషల్ మీడియా ద్వారా జనసేన పార్టీ నుండి ఒక ప్రకటన విడుదలైంది. అందులో 'రాజోలు నియోజగవర్గం లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా రైతులతో ముచ్చటిస్తూ మాట్లాడిన మాటలను తెలంగాణ మంత్రులు వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మంచి సఖ్యత ఉన్న ఈ సమయం లో వాస్తవ మాటలను వక్రీకరించి విబేధాలు సృష్టించకండి' అంటూ ఆ లేఖ లో చెప్పుకొచ్చాడు. పవన్ కళ్యాణ్ అభిమానులు కూడా అసలు తమ అభిమాన నాయకుడు ఏమి మాట్లాడాడో వీడియో ద్వారా తెలిపే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ లోని కొంతమంది నాయకులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను, తెలంగాణ ప్రజల గురించి మాట్లాడినట్టుగా వక్రీకరించి చూపించారని, ఇలాంటి నీచమైన రాజకీయాలు ఇకనైనా మానుకోండి అని, తెలంగాణ ప్రభుత్వం పై వ్యతిరేకత వచ్చినప్పుడల్లా జనాల దృష్టిని మరలించేందుకు ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేయడం కాంగ్రెస్ పార్టీ కి వెన్నతో పెట్టిన విద్య అంటూ మండిపడుతున్నారు పవన్ ఫ్యాన్స్. మాటలను వక్రీకరించవద్దు


## సంపాదకీయం

# బ్యాంకుల విలీనం అవసరమా?

కేంద్ర ప్రభుత్వం పెద్ద ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది. మోడీ సర్కార్ ఒక ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ రంగ బ్యాంకు ఏకీకరణ ప్రణాళికపై పని చేస్తోంది. దీనివల్ల ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకుల సంఖ్య 2027 ఆర్థిక సంవత్సరానికి 12 నుంచి కేవలం నాలుగుకు తగ్గవచ్చు. ఇందుకు 2027 మార్చి 31ని డెడ్‌లైన్‌గా ఫిక్స్ చేసినట్లు సమాచారం.. దేశంలోని నాలుగు ప్రధాన బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా కాగా, నాల్గవది కెనరా–యూనియన్ బ్యాంక్ విలీనం ద్వారా ఏర్పడే సంస్థ అవుతుంది.. దీని ప్రధాన లక్ష్యాలు బ్యాలెన్స్ షీట్‌లను బలోపేతం చేయడం, నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అంతర్జాతీయంగా పోటీ పడే సత్తా ఉన్న బ్యాంకింగ్ సంస్థలను సృష్టించడం. దీంట్లో భాగంగా ముందుగా చిన్న బ్యాంకులను పెద్ద బ్యాంకుల్లో విలీనం చేస్తారు. ఆ తర్వాత వాటిని మరింత ఏకీకృతం చేసి, భారత వృద్ధి అవసరాలకు మద్దతు ఇవ్వగల పెద్ద సంస్థలుగా రూపొందిస్తారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీలు) విలీనాన్ని బ్యాంక్ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అయితే తక్షణం శాఖల మిళితం వల్ల ఉద్యోగాల తగ్గింపు, బదిలీలు పెరగడం, సిబ్బందికి ఉద్యోగ భద్రతపై అనిశ్చితి, గ్రామీణ శాఖలు మూసివేసే ప్రమాదాలు, స్థానిక అవసరాలకు తగ్గ సేవలు లోపించడం, మొదలైన ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో పెద్ద మౌలిక సదుపాయ ప్రాజెక్టులకు నిధులు అందుబాటు జరిగి, త్వరగా దేశం పారిశ్రామిక అభివృద్ధి, తద్వారా ఉద్యోగ లబ్ధి జరిగి, బలహీనమైన బ్యాంకులు పెద్దదైన బ్యాంకులతో విలీనమయి స్థిరత్వం పెరుగుతుందని ప్రభుత్వ ఆలోచన. ఈ ఏకీకరణ ప్రణాళికను ముందుగా ఆర్థిక మంత్రి ముందు ఆమోదం కోసం ఉంచుతారు.. ఆ తర్వాత కేబినెట్ సెక్రటేరియట్, ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి అభి ప్రాయాలు తీసుకుంటారు.. మార్కెట్‌పై దీని ప్రభావం ఉంటుంది కాబట్టి, సెబీ నుంచి కూడా పరిశీలనలు కోరతారు. పెరుగుతున్న రుణ డిమాండ్‌కు అనుగుణంగా బ్యాంకింగ్ రంగాన్ని సిద్ధం చేయడానికి ఈ పునర్నిర్మాణం కీలకం. బలమైన పబ్లిక్ సెక్టార్ బ్యాంకు పెద్ద రుణాలను అందించడానికి, మౌలిక సదుపాయాల ఆర్థిక సహాయానికి మెరుగ్గా సిద్ధంగా ఉంటాయి. ప్రైవేట్ బ్యాంకులతో పోటీ పడటానికి ఇవి ఉపయోగపడతాయి. కేంద్రంలో మోడీ సర్కారు కొలువు దీరిన తరువాత 27గా ఉన్న (పీఎస్‌బీలు) ప్రభుత్వ రంగ బ్యాంకులు 12కు పరిమితమయ్యాయి. ఎస్‌బీఐలో భారతీయ మహిళా బ్యాంక్, ఎస్‌బీహెచ్ సహ మరో 4 అనుబంధ బ్యాంకులు విలీనమైపోయాయి. బీఓబీ (బ్యాంక్ ఆఫ్ బరోడా)లో దేనా, విజయా బ్యాంక్‌లు, కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకు, ఇండియా బ్యాంక్‌లో.. అలహాబాద్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కార్పొరేషన్, ఆంధ్రా బ్యాంక్‌లు కలిసిపోయాయి. పై ఆరు బ్యాంకులు కాకుండా బ్యాక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, యూసీఓ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ మొదలైన 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రస్తుతం ఉన్నాయి. కొన్ని ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ చిన్న చిన్న బ్యాంకులను కలిపితే పెద్ద బ్యాంకు ఏర్పడుతుంది. పెద్ద బ్యాంకు ఎక్కువ మూల ధనాన్ని సమీకరించగలదు, పెద్ద స్థాయి రుణాలను ఇవ్వగలదు, దేశానికి ఆర్థిక సంక్షోభాలు రాకుండా మెరుగ్గా ఎదుర్కోగలదు. పైగా బ్యాంకుల ఖర్చులు తగ్గుతాయి, సాంకేతికతను పంచుకుంటారు. దీంతో సేవలు వేగంగా, సమర్థవంతంగా అందుబాటులో ఉంటాయి. రిస్కులను పంచుకోవచ్చు. ఆర్థిక స్థిరత్వం పెరుగుతుంది. భారతీయ బ్యాంకులు అంతర్జాతీయంగా పెద్ద బ్యాంకులతో పోటీ చేయాలంటే పెద్ద ఆస్తులు, బలమైన మూలధనం అవసరం, విలీనంలో మెగా బ్యాంకులు ఏర్పడి, ప్రపంచ స్థాయి పోటీ చేయగలరు. అనేక చిన్న బ్యాంకులను పర్యవేక్షించడం కంటే, పెద్ద బ్యాంక్‌లను కొన్నింటిని పర్యవేక్షించడం సులభం. పారదర్శకత పెరుగుతుంది, నిర్ణయాలు త్వరగా తీసుకోవచ్చు, డిజిటల్ సేవలు మెరుగుపడతాయి. రుణాలు తక్కువ ఖర్చుతో అందవచ్చు. నెట్‌వర్క్ విస్తరిస్తుంది. బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ వల్ల విదేశీ పెట్టుబడులకు ఆకర్షించబడి ఉంటుంది. ప్రభుత్వ పర్యవేక్షణ సులభం అవుతుంది. ఒకే డిజిటల్ ఫ్లాట్‌ఫారమ్‌కి మారడంతో ఖర్చు తగ్గుతుంది. ఋణాలు ఇచ్చే సామర్థ్యం పెరగడం, పెద్ద ప్రాజెక్టులకు ఫైనాన్స్ అందించడం సులభం. ప్రాంతీయ ఆర్థిక అంశాలలో సేవలు తగ్గే ప్రమాదం, తాత్కాలికంగా ఖాతా నెంబర్, బ్రాంచ్ కోడ్‌ల మార్పులు జరుగుతాయి. అనేక శాఖలు ఒకటయి ఉద్యోగులకు బదిలీలు, ఉద్యోగ భద్రత, భయం కలుగుతుంది. ఉద్యోగంలో పని భారం, ఒత్తిడి పెరగతుంది. తక్షణం శాఖల మిళితం వల్ల బదిలీలు పెరగడం, సిబ్బందికి ఉద్యోగ భద్రతపై అనిశ్చితి, గ్రామీణ శాఖలు మూసివేసే ప్రమాదాలు, స్థానిక అవసరాలకు తగ్గ సేవలు లోపించడం మొదలైన ప్రతికూల పరిస్థితులు ఉంటాయి.. కానీ ప్రభుత్వం దేశ అభివృద్ధిని ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని, తన చర్యలు కఠినతరం చేసి, పన్ను ఎగవేతదారులకు అవకాశం లేకుండా బ్యాంకింగ్ వ్యవస్థను ఇంకా బలోపేతంగా తయారు చేసి, తద్వారా దేశాభివృద్ధి జరగాలని ఆశిద్దాం.

# అజరామరం ఆ గానం


భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు.




1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రులైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. "స్వర్గసీమ" చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన "పాతాళ భైరవి" ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమెడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కా రం గ్రహించారు. 71లో ఐరోపా, ఆమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్తులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుడే. సాంప్రదాయ సంగీతానికి భంగం వాటిల్ల నీయకుండా, సామాన్య సంగీత ప్రియులకు సైతం హృదయ రంజకంగా పాడిన "శేషశైలావాసా", "ఏడు కొండ స్వామి", రహస్యం, లవకుశ, నర్తనశాల, ఒకటేమిటి పాడిన పాటలెన్నో పండిత పామర ప్రశంసాపాత్రాలైనాయి. జన్మతః లభ్యమైన సుమధుర గంభీర గాత్రంతో గానం చేసిన "భగవద్గీత అజరామర సుస్వరాన్ని కలిగిన ఘంటసాలను అనునిత్యం స్మరణీయునిగా చేస్తూనే ఉంది.

# ప్రతిభావంతుడైన దౌత్యవేత్త మాజీ ప్రధాని గుజ్రాల్

ఇందర్ కుమార్ గుజ్రాల్ భారతదేశ రాజకీయ రంగంలో తన శాంతియుత దృక్పథం, దౌత్య చాతుర్యం, పరిసర దేశాలతో సత్సంబంధాలను నెలకొల్పడంలో ప్రత్యేకమైన ఘనత సాధించిన నేత. 1997 నుండి 1998 వరకు భారతదేశ 12వ ప్రధాన మంత్రిగా పనిచేసిన ఆయన, తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించారు. "గుజ్రాల్ సిద్ధాంతం" అనే తన ప్రత్యేక దౌత్య విధానంతో దక్షిణాసియా దేశాల మధ్య శాంతి, సౌభ్రాతృత్వం, మరియు సహకారం పెంపొందించే ప్రయత్నం చేశారు. ఇందర్ కుమార్ గుజ్రాల్ 1919 డిసెంబర్ 4న, అప్పటి అవిభజిత పంజాబ్ లోని జీలం (ప్రస్తుత పాకిస్తాన్)లో ఒక దేశభక్తుల కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. చిన్ననాటి నుంచే గుజ్రాల్‌లో దేశభక్తి భావం కలిగింది. విద్యాభ్యాసం కోసం లాహోర్ ఫోర్మాన్ క్రిస్టియన్ కాలేజీలో చేరి, ఆ తర్వాత పంజాబ్ యూనివర్శిటీలో పట్టభద్రుడయ్యారు. విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి, 1942లో మహాత్మా గాంధీ నేతృత్వంలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ కారణంగా ఆయన కొన్ని నెలలు జైలు శిక్ష అనుభవించారు. గుజ్రాల్ రాజకీయ జీవితం 1950లలో ప్రారంభమైంది. 1964లో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. సమాచార మరియు ప్రసార మంత్రిగా పనిచేసినప్పుడు, ప్రత్యేకించి 1971 పాకిస్తాన్–భారత్ యుద్ధ సమయంలో, దేశానికి మార్గదర్శకత్వం వహించారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీతో విభేదించి, జనతా పార్టీలో చేరారు. 1989లో గుజ్రాల్ విదేశాంగ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పదవిలో ఉన్నప్పుడు, ఆయన భారతదేశం – సోవియెట్ సం బంధాలను మరింత బలపరిచారు. అలాగే, పాకిస్తాన్‌తోనూ శాంతి యుత సంబంధాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారు. 1997లో దేవగౌడ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూలిపోవడంతో, గుజ్రాల్ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రధానమంత్రి పదవిలో ఉన్న సమయంలో, భారతదేశం ఆర్థిక సమస్యలతో పాటు, రాజకీయ అస్థిరతను కూడా ఎదుర్కొంది. అయినప్పటికీ, ఆయన శాంతి, సహకారంపై దృష్టి సారించి, పొరుగు దేశాలతో సత్సంబంధాలను మెరుగు పరిచేందుకు కృషి చేశారు.



గుజ్రాల్ సిద్ధాంతం అనే దౌత్య విధానం గుజ్రాల్ సిద్ధాంతంలో కేంద్రంగా ఉంది. ఇది ముఖ్యంగా భారతదేశం తన పొరుగు దేశాలతో శాంతి మరియు సౌభ్రాతృత్వాన్ని ఎలా మెరుగుపరచు కోవాలో చూపించే ఆచరణాత్మక దృక్పథం. ఈ సిద్ధాంతం ఐదు ముఖ్య సూత్రాలపై ఆధారపడి ఉంది: 1.భారతదేశం ఎప్పుడూ ఇతర దేశాలకు నష్టపరిచే విధంగా వ్యవహరించరాదు. 2. పొరుగు దేశాల సహకారం కోసం ఇండియా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా కొన్ని రాయితీలు ఇవ్వాలి. 3. ఏ సమస్యలైనా శాంతియుతంగా పరిష్కరించుకోవడం ముఖ్యలక్ష్యం. 4. ఏ ఇతర దేశం వ్యతిరేకంగా జట్టు కట్టకుండా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం. 5.దక్షిణాసియా ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించేందుకు సహకారం అందించడం గుజ్రాల్ అత్యంత ప్రతిభావంతమైన దౌత్యవేత్త. ఆయన విదేశాంగ శాఖలో చేసిన కృషి అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు పొందింది. గుజ్రాల్ ప్రధాన ఉద్దేశ్యం భారతదేశం పొరుగు దేశాలతో శాంతి పరమైన సంబంధాలు కొనసాగించడం. కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేశారు. రాజకీయాలకు ఆపాదమానస్కుడిగా ఉంటూ, సామాజిక సేవలో కూడా తన సంతకం వేశారు. ఇందర్ కుమార్ గుజ్రాల్ 2012లో 92 సంవత్సరాల వయసులో మరణించారు. తన ఆత్మకథ 'మీఫ్వతీం శీట ణఅంఎతీవ్ఙఅశీఅ' ద్వారా ఆయన జీవితం, అనుభవాలను పంచుకున్నారు. ఆయన గడిచిన కాలం శాంతి, సౌభ్రాతృత్వం మరియు సహకారం కోసం గుర్తుండి పోతుంది. ఆయన ప్రతిష్టించిన గుజ్రాల్ సిద్ధాంతం భారతదేశం యొక్క విదేశాంగ విధానానికి ఇప్పటికీ మార్గదర్శిగా ఉంది. ఇందర్ కుమార్ గుజ్రాల్ భారతదేశ రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేశారు. దౌత్యకళ, శాంతి పరమైన సంబంధాలపై నమ్మకం, పొరుగు దేశాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడంలో చేసిన కృషి భారతీయ ప్రజలకు స్ఫూర్తిదాయకం. గుజ్రాల్ సిద్ధాంతం వంటి సిద్ధాంతాలు, భారతదేశం యొక్క భవిష్యత్ దౌత్య విధానానికి పునాది వేసిన పాఠాలు.

# 'భోపాల్' పాఠాలు నేర్చమా?

భారత పారిశ్రామిక చరిత్రలో మరచిపోలేని విషాద ఘటన భోపాల్ దుర్ఘటన. యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ కక్కిన విషంతో భోపాల్ మృత్యునగరంగా, శవాల దిబ్బగా మారి 41 ఏండ్లు గడిచిపోయాయి. అది డిసెంబర్ 3వ తేదీ, 1984వ సంవత్సరం. ఇంకా తెల్లవారలేదు. మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్ నగరం. అమెరికాకు చెందిన అతి పెద్ద బహుళజాతి కంపెనీ యూనియన్ కార్బైడ్ కంపెనీ (యు.సి.సి) నుండి మిథేల్ ఐసోసైనేట్ (ఎం.ఐ.సి.–మిక్) అనే 41 టన్నుల విషపూరిత రసాయన వాయువు ఒక స్టోరేజ్ ట్యాంకు నుండి నిద్రిస్తున్న నగరమంతటా వ్యాపించింది. 2,500 మంది అప్పటికప్పుడే మరణించగా క్రమంగా మృతుల సంఖ్య 22 వేల మందికి చేరింది. దాదాపు అయిదు లక్షల యాభై వేల మంది ప్రజలు తీవ్రమైన ప్రభావానికి గురయ్యారు. వందలాది మంది శాశ్వతంగా వికలాంగులయ్యారు. గర్భిణులు మృత శిశువులను ప్రసవించారు. పదిహేను వేల పశువులు, ఇంకా వేల సంఖ్యలో పక్షులు కూడా చనిపోయాయి. ఈ విషవాయువు వల్ల సంభవించే దీర్ఘకాలిక ప్రభావాల వల్ల నేటికీ ప్రజలు వైద్యం చేయించుకోవాల్సి వస్తున్నది. ఈ దారుణమైన దుర్ఘటనకు కారకులెవరు? నిందితులను శిక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందా? బాధ్యులకు శిక్ష పడిందా? భోపాల్ ప్రజలకు తగిన విధంగా నష్టపరిహారం ఇచ్చారా? వారి వైద్య ఖర్చులు చెల్లించారా? ఇలాంటివి జరగకుండా అడ్డుకునేందుకు, జవాబు దారీతనం కల్పించేందుకు భారత ప్రభుత్వం గుణపాఠాలు తీసుకుందా? వీటన్నింటికీ ఒకే ఒక విషాదకరమైన సమాధానం 'లేదు' అని మాత్రమే. అణు ప్రమాదాల చరిత్రలోనే అతి పెద్దదైన ప్రమాదం జపాన్‌లోని ఫుకుషిమా ఘటన. దీనినుండి కూడా మన పాలకులు ఎటువంటి పాఠం నేర్చుకోలేదు. దీనికి మరో నిదర్శనం మన దేశంలో అణు ప్రమాదాలు సంభవించినప్పుడు అమెరికా కంపెనీలు బాధితులకు పరిహారం చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వటం. భోపాల్ ప్లాంట్‌లో భద్రతా చర్యలు లేవనే సమస్యను ఆ ప్లాంట్‌లోని కార్మిక సంఘాలు పదే పదే లేవనెత్తాయి. వాటిని యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ చివరకు బాధపడిందెవరు? కార్మికులు, భోపాల్‌లోని పేదలు మాత్రమే. ప్లాంట్ చుట్టూ ఉన్న కార్మికుల కాలనీలు, పేదల బస్తీలు, మురికివాడల్లో నివసించేవారే ఎక్కువగా నష్టపోయారు. అందువల్ల న్యాయం కోసం జరిగిన ఈ పోరాటం కూడా దోపిడీ చేసేవారికి, బహుళజాతి కంపెనీల అత్యాశకు, ప్రభుత్వంలోని వారి మద్దతుదార్లకు వ్యతిరేకంగా దోపిడీకి గురౌతున్న పేదలు జరిపిన పోరాటమే. ఈ మొత్తం విషాదగాథ కొన్ని కఠోర సత్యాలను మన ముందుంచాయి. యుపిఎ, ఎన్‌డిఎ కేంద్ర ప్రభుత్వాలు అమెరికా, భారత బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడుతూ వచ్చాయనేది మొదటిది. న్యాయవ్యవస్థలో కూడా ఈ వర్గ పక్షపాతం ప్రతిబింబించింది. ఇక రెండవ సత్యం మరణించిన 22 వేల మంది, గాయపడిన లక్షలాది మంది ప్రజలు పేదవారే. ప్రపంచంలో ఎక్కడా ఎవరూ ఉపయోగించ వీలులేని అధ్వాన్నమైన టెక్నాలజీని భోపాల్‌లో వాడినట్లు గ్యాస్ దుర్ఘటన సంభవించే వరకూ తెలియదు. ఇప్పటికీ భోపాల్ యు.సి.సి. ప్లాంట్‌లో వేలాది టన్నుల విషపూరిత పదార్థాలున్నాయి. ఆ విషపూరిత వ్యర్థాలు తీవ్ర పరిణామాలతో భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయి. వీటిని సక్రమంగా నిల్వ చేయకపోవడం వల్ల ప్రమాదం కొనసాగుతూనే ఉంది. కార్పొరేట్, ఎం.ఎన్.సి. శక్తివంత కంపెనీలు తమ చేష్టల వల్ల ప్రస్తుత తరంపైనా, రేపటి తరాలపైనా చూపే ప్రభావాల గురించి పట్టించుకోవు. తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే ఏక సూత్ర కార్యక్రమం వారిది. కాబట్టి మన దేశంలో పరిహారాలకు సంబంధించి కఠినమైన చట్టాలు తేవాలి. భోపాల్ దుర్ఘటనను ఎన్నడూ మరచిపోరాదు.

# బాలికల భద్రత, కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ఘట్కేసర్, మండలం, రిపోర్టర్ శ్రీనివాస్ (శుభోదయం న్యూస్):




పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్నోజిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో బాలికల రక్షణ, కొత్త చట్టాలపై ఎస్సై ఎండి. ఖలీల్ అహ్మెద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాచకొండ పోలీస్ కమీషనర్ ఆదేశాలతో, రాచకొండ యస్.ఓ.టి. ఎల్.బి.నగర్ ఇంచార్జ్ అడిషనల్ డి.సి.పి. యం.డి. షాకీర్ హుసేన్ సూచనలతో రాచ కొండ ఏ.హెచ్.టి.యు. ఆధ్వర్యంలో అన్నోజి గూడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధ వారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల కార్మికులు, నిర్భంధ కార్మికులు గురుంచి,బాల బాలికలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, బాలికలను, మహిళలను మోసపూరితంగా లేదా బలవంతంగా అపహరించి బలవంతపు వ్యభిచారం చేయించడం, బాలలను అమ్మడం అమ్మి వారిత బిక్షాటన చేయించడం, బాలికలను వేధించడం, సైబర్ క్రైమ్స్ చేయించడం, అవయవాల మార్పిడికి వీళ్ళను ఉపయోగించడం వంటి క్రిమినల్ ఆక్టివిటిస్ గురించి అవగాహన కల్పించారు. మహిళలకు ప్రయాణంలో టి.సేఫ్ అప్లికేషన్ ఉపయోగించడం, రోడ్డు భద్రత, మత్తు పదార్థాల వాడకం, కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, భారతీయ సాక్ష్య అధినియమ్ ల గురించి వివరించారు. సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే డయల్-1930, ఉమెన్ హెల్ప్ లైన్-1091, 181, చైల్డ్ హెల్ప్ లైన్-1098/112, డయల్-100 వంటి విభిన్న సేవల కోసం వేర్వేరు నంబర్లను ప్రజలు ఉపయోగించుకునే వారని , కాని ఇప్పుడు వీటి స్థానంలో ఒక్కటే నంబర్ - 112 కొనసాగుతుందని తెలిపారు . ఈ మార్పుతో అన్ని అత్యవసర సేవలకు వేగంగా, సమర్థవంతంగా స్పందించడం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ . జి. రంగా రెడ్డి, డబ్ల్యు ఎఎస్ఐ . శ్రీమతి మీనా కుమారి, కానిస్టేబుళ్లు భాను ప్రసాద్, మరియు, జి. రజిత, ప్రిన్సిపల్ ప్రతాప్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎసీబీకి పట్టుబడ్డ మండల సర్వేయర్లు 20వేలులంచం తీసుకుంటుండగా పట్టుకకోన్న ఎసీబీ అధికారులు ఇద్దరి అరెస్ట్

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయ న్యూస్):



ఎసీబీ వలలోరెండుఅవినీతి రెవెన్యూచేపలుచిక్కాయి. స్థానికంగలఓ.రైతు తనకున్న ఒక ఎకరం 10 గుంటల భూమని డిజిటల్ సర్వే కోసంమండల సర్వేయర్ శ్రీనివాసుకు దరఖాస్తు పెట్టుకోగా 20వేలు డిమాండ్ చేసినట్లు ఎసిబి డిఎస్పి సుదర్శన్ తెలిపారు స్థానిక రైతు నవంబర్ 26న తమ కార్యాలయానికి వచ్చి ఈ విషయమై ఫిర్యాదు చేశారని డిఎస్పి అన్నారు. డబ్బుల డిమాండ్ పైతాము విచారణ జరిపమని నిజమని తేలడంతో బుధ వారం ఫిర్యాదు చేసిన రైతు రూ 20వేలు ఇచ్చేందుకు సర్వేయర్ కు ఫోన్ చేయగస్థానికఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద ఫీల్ లో ఉన్న సర్వేయర్ శ్రీనివాస్ అక్కడికి రావాలని రైతును సూచించడంతో డబ్బులను పక్కనే ఉన్న ట్రేని సర్వేయర్ గౌరీ శరత్ కుమార్ గౌడ్ కుఇవ్వాలని తెలుపగా రైతు ట్రేని సర్వేయర్ కు డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండ్ గాపట్టుకోన్నామని ఆయన తెలిపారు. ఇద్దరిని అదుపు తీసుకోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విచారించామని డిఎస్పి తెలిపారు.ఎవరైనా లంచాలు అడిగితే తమకు ఫిర్యాదు చేయాలని ఆయన అన్నారు. పట్టుబడ్డ ఇద్దరని రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.

## ఊపందుకున్న నామినేషన్ల పర్వం తొలి రోజు సర్పంచులకు 25 వార్డు సభ్యులకు 35 నామినేషన్ల దాఖలు

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):





వెల్దుర్తి మండలం లో మూడో విడత సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ల పర్వం ఊపందుకుంది మొదటిరోజు మండలంలోని ఆయా గ్రామాల్లో గల సర్పంచ్ స్థానాలకు 25 వార్డు సభ్యుల స్థానాలకు 35 నామినేషన్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉమా దేవి తెలిపారు. హస్తాల్పూర్ నుండి సర్పంచ్ స్థానానికి నరసింహారెడ్డి నెల్లూరు నుండి సర్పంచ్ స్థానానికి రంగారెడ్డి సత్యనారాయణ గౌడ్ వెల్దుర్తి నుండి సర్పంచ్ స్థానానికి పా బండ శేఖర్ లు నామినేషన్లు దాఖలు చేశారు. ఉదయం ఉదయం నుండి సాయంత్రం 5:00 వరకు ఈ నామినేషన్ల ప్రక్రియ కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నిర్వహించారు ఎన్నికల నామినేషన్ల వద్ద తూప్రాన్ సీఐ రంగా కృష్ణ గౌడ్ వెల్దుర్తి ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కల్పించారు.

# దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి

మండల విద్యాధికారి శ్రీధర్

ఘట్కేసర్ మండలం, రిపోర్టర్ శ్రీనివాస్ (శుభోదయం న్యూస్):




దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని మండల విద్యాధికారి శ్రీధర్ అన్నారు. ఘట్కేసర్ లోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండలంలోని దివ్యాంగులను వారి తల్లిదండ్రులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలిని అందుకు అనుగుణంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వాళ్ళని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారికి వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ఘట్కేసర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె పాపి రెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి రావు , క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మహేష్, దివ్యాంగుల పునరావాస కేంద్రం ఎదులాబాద్ ప్రెసిడెంట్ బి రవి, కమ్యూనిటీ కోఆర్డినేటర్ పి శివకుమార్, యాక్టివిస్ట్ బి రజిని, ఈ ఐ సి ఆర్ పి భార్గవి మరియు దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజుపేట లో గుడి పండగ వేడుకలు





సెయింట్ ఫ్రాన్సిస్ జేవిఆర్ చర్చ్

మంగపేట మండల, రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):

మంగపేట మండలం రాజుపేట గ్రామంలో ఆర్సీఎం చర్చి సంఘస్తులు మంగళవారం రోజున వారియొక్క దేవాలయ పండుగను కొనియాడుతూ పునీత ఫ్రాన్సిస్ శౌరీ క్రీస్తు చెప్పిన వాక్యం లోకం అంతా సంపాదించి.ఆత్మల కోల్పోయిన లాభం ఏమున్నది అనే క్రీస్తు వాక్యానికి ఆయన జీవితాన్ని మార్చుకొని.ఆయన క్రీస్తు విశ్వాసిగా జీవిస్తూ ఆయన శరీరాన్ని ఆత్మను కాపాడుకున్నారు 400 సంవత్సరాలైనా కూడా ఆయన యొక్క శరీరం నాశనం కాకుండా గోవాలో భద్రపరచడం జరిగింది. ఆ యొక్క పునీతుని యొక్క పండుగను మంగళవారం రోజున రాజుపేట దేవాలయమంగళవారం పండుగగా జరిగింది. ఆ యొక్క దేవాలయ మహోత్సవానికి ముఖ్య అతిథిగా వరంగల్ పీఠం నుండి పాలన అధికారి అయినటువంటి విజయ పాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా వేంచేసి దివ్య పూజలను సమర్పించారు. మనము కూడా లోకాన్ని సంపాదించడం కంటే మన ఆత్మను కాపాడుకోవడం గొప్పతనం ఉందని ఆయన బోధించారు. మూడవ నాడున ఆర్సీఎం సంగతులు తో పాటు పలు క్రైస్తవ సంఘాలు ఆ దేవాలయంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఆత్మస్థైర్యం ఉంటే అవిటితనం ఎంత.?



బీర్కూర్,మండలం రిపోర్టర్(శుభోదయం న్యూస్):

దివ్యాంగులు తలుచుకుంటే జీవితంలో ఏదైనా సాధించగలరని ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్ అన్నారు. ఈరోజు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని బీర్కూర్ బాలికల ప్రాథమిక పాఠశాలలో మండలంలోని దివ్యాంగ బాల బాలికలకు ఆటల పోటీలు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ పోటీల్లో పాల్గొన్న, గెలుపొందిన వికలాంగ బాలబాలికలకు లయన్స్ క్లబ్ వారిచే బహుమతులను అందజేయడం జరిగింది అని లయన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. అనంతరం వికలాంగ బాలబాలికల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకన్న, ప్రధానోపాధ్యాయురాలు పనిశ్రీ, పీఆర్ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దుర్గాప్రసాద్ నాగరాజు,ఐఈఆర్పి ఉపాధ్యాయులు శ్రీనివాస్ నాగలక్ష్మి, బాలమణి వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతలే రమేష్ , ట్రీజరర్ మేకల గాలయ్య ,సీనియర్ లయన్స్ సభ్యులు మేకల విఠల్ సర్, రషిద్,దత్తు బాబు లు పాల్గొన్నారు.

## బీర్కూర్ బీజెపి సర్పంచ్ అభ్యర్థిగా మల్లెల యోగేష్.

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):




బీర్కూర్ పట్టణ కేంద్రంలో 3వ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదలు కావడంతో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్లెల యోగేష్ బుధవారం రోజు బీర్కూర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించినట్టు ఆయన అన్నారు. ఒక్క సారి అవకాశం అవకాశం ఇవ్వాలని పట్టణ కేంద్రాన్ని మరింత అభివృధి చేసి చూపిస్తానని అంత తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు పాల్గొన్నారు.

## దుడ్డు శరత్ మరణం తీరని లోటు

దుడ్డు శరత్ దశదినకర్మకు హాజరైన వివిధ పార్టీలనేతలు

దేవుడన్న కుటుంబాన్ని ఓదార్చిన మాజీ మంత్రి సర్వే

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):



కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, స్విమ్మింగ్ పూల్ జాతీయా విజేత, పుల్లెల గోపీచంద్ ఇంటర్నేషనల్ సిమ్మింగ్ పూల్ కోచ్, దుడ్డు శరత్ అకాల మరణం చాలా బాధాకరమని, మాజీమంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. బుధవారం 4వ వార్డు లక్ష్మీ నగర్ లోని బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దుడ్డు దేవేందర్ కుమారుడు దుడ్డు శరత్ దశదినకర్మకు మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, బోయిన్ పల్లి తొలి మార్కెట్ కమిటీ చైర్మన్, ముప్పిడి గోపాల్, టిపిసిసి కార్యదర్శి బోల్లు కిషన్, బోయిన్ పల్లి మార్కెట్ పాలకమండలి కమిషన్ ఏజెంట్లు సభ్యులు, శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ దేవాలయ ధర్మకర్త దర్గా రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీలకు అతీతంగా నాయకులు హాజరై దుడ్డు శరత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అకాల మరణం, కాంగ్రెస్ పార్టీకి, దేవుడన్న కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. శరత్ ఆత్మకు శాంతి చేకూరాలని, దేవుడన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు హాజరయ్యారు.

## అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలి

రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



అభివృద్ధి పనులు వేగంగా , నాణ్యతతో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశించారు. ఈ మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం అభివృద్ది పనుల పురోగతిపై కాంట్రాక్టర్ లతో సమీక్షా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భం గా ఆమె మాట్లాడుతూ టెండర్ పొందిన పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పనులు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతే అనవసర కాలయాపన చేయకుండా సత్వర పరిష్కారం కొరకు తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. సకాలంలో పనులు ప్రారంభించని పక్షంలో సదరు కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. నగర పాలక సంస్థ జారీ చేసే నోటీసులను నిర్లక్ష్యం చేస్తే బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పలువురు మున్సిపల్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తాం మూడో వార్డు అభ్యర్థి సాలెటి అనురాధ విజయ్ కుమార్ సేవా కార్యక్రమాలే విజయానికి పునాది

పరిగి రిపోర్టర్(శుభోదయం న్యూస్):




దోమ మండలం పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామం లో మూడో వార్డు మెంబర్ గా ఆశీర్వదించి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఆ గ్రామ మూడో వార్డు అభ్యర్థి సాలెటి అనురాధ విజయ్ కుమార్ కోరారు. బుధవారం దోమ మండలంలోని మోత్కూర్ గ్రామంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా సాలేటి అనురాధ మాట్లాడుతూ ఖమ్మం నాచారం మూడో వార్డు మెంబర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని సాలెటి అనురాధ విజయ్ కుమార్ తెలియజేశారు. గతంలో కూడా సాలేటి కుటుంబం నుండి సాలేటి వెంకట్ వార్డు మెంబర్ అభ్యర్థిగా గెలిచి ఆ వార్డు ప్రజలకు మంచి పనులు చేశారు

# ఇవి ఎలక్షన్లా..? వేలం పాటల..? పార్టీల పాలు భాగాల..?

మంగపేట,మండల రిపోర్టర్- తులసి (శుభోదయం న్యూస్):

ఓటుకు నోటు ఇవ్వడం నేరమని చెప్తున్నా ఎలక్షన్ కమిషన్ ఎలా పోటీకి నిలబడిన అభ్యర్థుల మధ్య వేలంపాట లక్షలలో జరిగితుంటే.. ఈ వేలం పాటలు డబ్బుతో ప్రభావితం చేస్తుంటే.. ఎందుకని ఎలక్షన్ కమిషన్ వారు దీనిని వ్యతిరేకిస్తాలేదు ఎక్కువ వేలం పాట పాడి పోటి అభ్యరిని ఏకగ్రీవం చేసి మిగతా అభ్యర్థులు తప్పుకుంటున్నారు ఇది సరైదేనా.. ఇన్ని లక్షలతో పదవి పొందిన ప్రజా సేవ చేస్తానికి తన ఏమన్నా పిచ్చోడు.. పైసలు రాబడి చేస్తాడు ఇప్పుడు చాలామంది ఓటుకు నోటు ఇచ్చే స్థాయి నుంచి జనాలు ఓట్లే అవసరం లేకుండా డైరెక్ట్ పదవుల్ని కొన్ని లక్షలు కొనుక్కుంటున్నారు.. ఈ సాంప్రదాయం ఇలాగేనే జరిగితే.. డబ్బున్నోడు మాత్రమే రాజ్యాధినేతలు అవుతారు.. రాను రాను డబ్బున్నవాడే నాయకుడు లేనివాడు బానిసగా ఈ వ్యవస్థ మారుతుంది... పేదవాడు రాజకీయలకు రాకుండా చేసే పెద్ద అడ్డంకు గా ప్రక్రియ మారుతుంది ఇది నెమ్మది నెమ్మదిగా రాజ్యాంగం యొక్క ఆస్తిత్వాన్ని దెబ్బతీస్తుంది ఏకగ్రీవాలు గతంలో స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మహాత్ములు పోటీలో నిలబడితే వారిని ఏకగ్రీవంగా ప్రజలు ఎంతో ప్రేమతో ఎన్నుకునేవారు, కానీ ఇప్పుడు మనీ ఎవరి దగ్గర ఉంటే వారిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు.ప్రజాస్వామ్యం పైసస్వామ్యంగా మారుతుంది.. ఒకనాడు ఉద్యమకారులు ఈ ఎలక్షన్లలో నిలబడితే వారిని ప్రజలు గౌరవంగా ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకునేవారు. వారికి ప్రజలు ఇచ్చే గౌరవంగా వన్నెగా ఆ పదవిని కట్టపెట్టేవారు. కానీ ఇప్పుడు ఉత్తెరబెరగాళ్లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ స్వయంగా ఓటర్లే ఛీటర్లను పదవులలో కూర్చోబెడుతూ ఇంకా అభివృద్ధి చేయమంటే వాళ్ళు ఏం చేస్తారు, పైసలు పెట్టుబడి పెట్టింది ప్రజాసేవ చేయడానికి కాదు ప్రజాధనాన్ని దోచుకోవడానికని బహిరంగంగానే ప్రజలకు తెలిసిన ఈ ఏకగ్రీవాలు ఎన్నుకోవడంలో ప్రజలే పెద్ద ప్రజాస్వామ్య ద్రోహులుగా మారుతున్న తరుణం ఇది.ఈరోజు లక్షల పెట్టి గెలిచినవారు ప్రజాస్వామ్యాన్ని అస్సలు లెక్కచేయరు ప్రజలకు అసలు విలువ ఇవ్వరు ఇలా ఏకగ్రీవాలు కొనసాగితే.. ప్రజాస్వామ్యం అస్తిత్వం లేకుండా పోయి భారత రాజ్యాంగం విలువలు కోల్పోయే పరిస్థితి వస్తుంది.. ప్రజలే అత్యంత శక్తివంతులని వారి ఓటు ద్వారానే రాజ్యాధినేతలు పాలకులు నిర్మించబడతారని చెప్పిన భారత రాజ్యాంగానికి ఈరోజు అదే ప్రజలు లక్షలు వేలంపాట్లకు అమ్ముడుపోతూ ప్రజాస్వామ్యాన్ని బహిరంగంగానే ధనవంతుల డబ్బు కట్టల కింద బలి చేస్తున్నారు, ఇది ఆధునిక రాచరికానికి దారి తీసే ప్రమాదంగా మారుతుంది.. మరోవైపు ప్రధాన పార్టీలు ఇతరులు ఎవరూ రాకుండా స్వతంత్ర అభ్యర్థులు ఎవరు గెలవకుండా చదువుకున్న మేధావులు యువకులు ఈ రాజకీయాల్లోకి వస్తే ప్రశ్నిస్తే మార్పు చేస్తే స్వార్థపరుల రాజకీయాలు చెల్లవని ప్రధాన పార్టీ నాయకులు అంటే ఇప్పటివరకు జనాన్ని దోచుకున్న వారే సర్పంచ్ పదవి ఈ పార్టీ వాడికి, ఉప సర్పంచ్ పదవి ఆ పార్టీ వాడికి వార్డ్ నెంబర్లు ఈ పార్టీ వాళ్ల అని పంచుకుంటున్నారు.సామాన్య ప్రజలను చదువుకున్న యువతను రాజకీయాలకు కావాలనే కుట్రపూరితంగా ఈ ఏకగ్రీవాలు చేసుకుని మిగతా ప్రజాల్ని రాజకీయ బానిసలు చేస్తే ప్రయత్నం గా జరుగుతుంది ఇది.. ఒక్కొక్క ఓటుకి ఒక్కొక్క నోటు దొంగతనంగా ఇస్తేనే నేరమైతే.. కొన్ని లక్షలు పట్టి ఊరు మొత్తాన్ని గుండు గుత్తాగా కొనేసి ఏకగ్రీవం అయిపోతే అక్కడ డబ్బు ఓటర్లను ప్రభావితం చేసింది కాదా వారిపై ఎన్నికల కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఈ తరహా ఏకగ్రీవాలు కొనసాగితే ప్రజాస్వామ్యానికి సామాన్య ఓటర్లకు చీకటి భవిష్యత్తు వస్తుంది.అంబేద్కర్ కళ్ళు కన్నా సమ సమాజం కాస్త ఆధునిక రాచరిక రాజ్యంగా మారే ప్రమాదం ఉంది.అయినా ఏకగ్రీవంగా ఎన్నుకునే వ్యక్తులను ప్రజలు చేసే డిమాండ్ కూడా వారి భవిష్యత్తుకు ఏమాత్రం ఉపయోగపడనివే, ఆ ఊరికి అన్ని సౌకర్యాలతో బడి కట్టేయమని ఆ బడిలో టీచర్లకు మౌలిక వసతులకు అన్ని ఖర్చులు ఐదు సంవత్సరాల పాటు ఈరోజు ఎన్నికైన వ్యక్తి భరించాలని వారి పిల్లల విద్య భవిష్యత్తు కోసం ఎందుకని ప్రజలు అడగలేక పోతున్నారు, లేదా ఈరోజు అందరికీ వైద్యం అందక పేదవారికి డబ్బులు లేక ఎన్నో ప్రాణాలు కోల్పోతున్న అలాంటప్పుడు ఈ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకునే వ్యక్తిని తమ ఊరికి ఒక హాస్పటల్ అన్ని సౌకర్యాలతో కట్టించండి వైద్యులకి మెడిసిన్స్ కి ఐదు సంవత్సరాల వరకు ఖర్చులు మీరే భరిస్తేనే ఈరోజు మేము మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని వాళ్ళ ఆరోగ్యానికి సంబంధించిన విషయం గురించి ఎందుకు డిమాండ్ చేసి అడిగి చేసిన వ్యక్తికి ఏకగ్రీవం ఎందుకు చేయడం లేదు, ఒక్కరోజు తాగటానికి రెండు రోజులు తినడానికి ఇస్తే ఏకగ్రీవాలు గా స్వార్థపరుల



ను అవినీతిపరులను ఎన్నుకొని వారికి పదవులు అంటగడితే ఊర్లను మొత్తం దోచుకొని తరతరాలు తరగని ఆస్తులను సంపాదించుకొని.ప్రజల్ని ఇంకా పేదరికంలోకి నెట్టేస్తున్నారు ఈ మాత్రం ప్రజలు ఎందుకు ఆలోచించలేక పోతున్నారు, చిన్న చిన్నగా ప్రజాస్వామ్యాన్ని, పోటీలో పేదవాడు లేకుండా చేసే కుట్ర ఈ ఏకగ్రీవాలు పేదవాడు రాజకీయాలకు రావాలని ఆలోచన రాకుండా డబ్బు ప్రభావిత ఏకగ్రీవాలకు ఈనాడు కొన్ని రాజకీయ పార్టీలు శ్రీకారం చుడుతున్నాయి ఇది భవిష్యత్తులో సామాన్య ప్రజలను రాజకీయ బానిసలుగా చేసి డబ్బున్న వాడిని మాత్రమే రాజ్యాధినేతలు చేసి, ఆధునిక రాచరికనికి శ్రీకారం చుడుతాయి.ఈ ఏకగ్రీవాలు వీటిపై మేధావులు సంఘసంస్కర్త లు విద్యావేత్తలు ఎందుకని ఇంకా స్పందించడం లేదు. ప్రజలు బ్యాలెట్ కాడికి వెళ్లి ఓటు వేయకుండా ఈనాడు డబ్బున్నవాడు గెలుస్తున్నాడు. అలాంటివాడు ప్రజాసేవకు పాత్రుడు ఎలా అవుతాడు ఆలోచించకపోతే.. తర్వాత భవిష్యత్తు ఆగమవుతుంది నేస్తమా ఆలోచించండి డబ్బు ప్రభావిత ఏకగ్రీవాలను ఆపాలని ముక్తకంఠంతో నినదించాలి.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎన్. టి. పి. సి.లో "

**విద్యార్థుల సృజనాత్మక సైన్స్ ఆవిష్కరణలు అద్భుతం ."**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



రెండవ రోజు బుధవారం రోజున సైన్స్ ఫెయిర్ లో బాగంగా స్థానిక ఎన్. టి. పి. సి.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో " జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లోని వివిధ సైన్స్ ఆవిష్కరణలను న్యాయ నిర్ణేతలు ప్రతి విద్యార్థియొక్క ప్రయోగాలను, వివిధ ప్రశ్నలు, థీమ్, ఉపయోగాలు ,తదితర అంశాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. న్యాయ నిర్ణేతలు మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకత, సైన్స్ ఆవిష్కరణలు బాగున్నా యని తెలిపారు. డి . సి.ఇ.బి. సెక్రటరీ వి. హనుమంతు లతో పాటు రామగుండం మండల విద్యాధికారి మల్లేశం, ముత్తారం, పాలకుర్తి, పెద్దపల్లి మండలాల ఎం.ఇ.ఓ. లు హరిప్రసాద్, విమల, సురేంద్ర కుమార్, హెచ్.ఎం. లు స్వర్ణలత, ఆగయ్య, ఓదెలు , మల్లారెడ్డి, పాల్గొన్నా రు. రెండవ రోజు ప్రదర్శించిన వివిధ సైన్స్ ఆవిష్కర ణలు, ప్రయోగాలను వివిధ పాఠశాల విద్యార్థులు దాదాపు రెండు వేల మంది ప్రదర్శనలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. విజేతలకు బుధవారం రోజున బహుమతులు,ప్రశంసా పత్రాలు అంద జేయనున్నట్లు డి .సి.ఇ.బి. సెక్రటరీ వి. హనుమంతు తెలియజేశారు. ఈ సైన్స్ ఫెయిర్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుమ్మరి కుంట, ఎన్.టి.పి. సి. విశ్వభారతి, లిటిల్ సిటిజన్, సింగరేణి హైస్కూల్ పాఠశాలల విద్యార్థులు దాదాపు రెండు వేల మంది విద్యార్థులు ప్రదర్శనలను తిలకించి సంతోషం వ్యక్తంచేశారు.

## సీఎం, డిప్యూటీ సీఎం తో కలిసి కేంద్ర మంత్రులను తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

గోదావరిఖని టౌన్ రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ,ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క మరియు తెలంగాణకు చెందిన ఇతర ఎంపీలతో కలిసి నేడు న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాద పూర్వకంగా కలిశారు. పార్ల మెంట్‌లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రైల్వే, ఐటీ సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ని విడివిడిగా కలిసి, డిసెంబర్ 8–9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కు హాజరు కావాల్సిందిగా ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న తెలంగాణ రైజింగ్ 2047 విజన్



డాక్యుమెంట్, రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడి అవకాశాలు, కొత్త పరిశ్రమల విస్తరణ మరియు భవిష్యత్ ప్రాధాన్యత అంశాల పై చర్చ జరిగింది.ఈ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ అభివృద్ధికి ప్రధాన మైలు రాయిగా నిలుస్తుందని, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి కేంద్ర రాష్ట్ర సమన్వయం అత్యంత కీలకమని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.

## పికె రామయ్య కాలనీ లో తెలంగాణ సంస్కృతి సారథి కళాకారుల బృందంచే ఆటపాట మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ పీకే రామయ్య కాలనీలో బుధవారం రోజున మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సారథి కళాకారుల బృందంచే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై మరియు రేవంత్ రెడ్డి పాలనపై కళాకారులు పాటలతో డప్పు వాయిద్యాల తో డివిజన్ ప్రజలకు తెలియజేశారని ఒకటో డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు, అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సారధి కళాకారుల బృందం నిర్వహించిన ఆటపాట కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలన గురించి. మరియు ఆరు గ్యారెంటీల గురించి ఉచిత బస్సు,సన్న బియ్యం,ఉచిత కరెంటు, తెల్ల రేషన్ కార్డుల గురించి ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాల గురించి కళాకారులు ఆటపాట ద్వారా ప్రజలకు తెలియజేశారని మడిపెల్లి మల్లేష్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మా ఒకటోవ డివిజన్ ప్రజలకు గర్జన బృందం




వారి పాటల ద్వారా ఆటల ద్వారా డప్పు వాయిద్యాలతో తెలియజేసినందుకు తెలంగాణ సంస్కృతి సారధి కళాకారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా నాయకులు గుర్రాల మల్లేష్ యాదవ్,కొంద్ర వెంకన్న,దయా నర్సింగ్,దయా సుధాకర్ (గర్జన), జనగామ రాజనర్సు,ఈదునూరి పద్మ,సానగొండ రవి,జిన్నా రమా, మంతని స్పందన, శ్వేతా,ఉప్పు స్పందన, దారంగుల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ ను ఘనంగా సన్మానించిన శివానంద్ యాదవ్

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎంతో కష్టపడడం జరిగిందని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కు చెందిన నుచ్చు శివానంద్ యాదవ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను వారి నివాసానికి సాధారణంగా ఆహ్వానించారు. శివానంద్ నివాసానికి హాజరైన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను శివానంద్ యాదవ్, స్థానిక యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ... తన గెలుపు కోసం శివానంద్ యాదవ్ వారి మిత్రబృందం ఎంతో కష్టపడ్డారని వారి ఆహ్వానం మేరకు వారి ఇంటికి రావడం జరిగిందని తెలిపారు. నుచ్చు శివానంద్ యాదవ్ లాంటి యంగ్ డైనమిక్ లీడర్లు కాంగ్రెస్ పార్టీలోకి రావాలని, వారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని నవీన్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్, అరవింద్ కిషోర్ నాయుడు, పవన్, సంపత్ యాదవ్, తరుణ్,



టింకు, సంత్, తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో శ్రీకాంతాచారి వర్ధంతి

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):




కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలో మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ అమరవీరుడు కాసోజ్ శ్రీకాంతాచారి వర్ధంతి నిర్వహించిన పట్టణ స్వర్ణకార సంఘం ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు మాట్లాడుతూ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన శ్రీకాంతాచారి నీ త్యాగం వృథా కాలేదు నిన్ను ఈ తెలంగాణ ప్రజలు పరవలేరని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ స్వర్ణకార సంఘం ప్రభాకర్ చారి, ఆవుసుల అరుణ్ కుమార్ మిట్టు బుర్ర సత్యనారాయణ,బాబు చారి,రాజు చారి శ్యాంసుందర్ చారి,బాసరయ్య,గజానంద్ అంజయ్య శీను ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## బీర్కూర్ మండల వ్యాప్తంగా మొదలైన నామినేషన్ల ప్రక్రియ పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో మొదలైన 3వ విడత నామినేషన్ల ప్రక్రియా.బీర్కూర్ మండల వ్యాప్తంగా మొదటి రోజు సర్పంచ్ అభ్యర్థులుగా 14 మంది అభ్యర్థులు నామినేషన వేయగా వార్డు సభ్యులుగా 23 మంది అభ్యర్థులు నామినేషన్ వేసినట్టు మండల ఎన్నిలక అధికారి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి ఈ కార్యక్రమం లో మండల ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలు

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో బుధవారం నాడు పట్టణ స్వర్ణకార సంఘం నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు మెదక్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన శ్రీకాంతాచారి ఆత్మార్పణ ఉద్యమానికి మలుపు తిప్పిన కీలక ఘట్టమని ఆయన త్యాగం ఉద్యమానికి ఊపిరి పోసిందని కొనియాడారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వై రమేష్ రెడ్డి దేమే యాదగిరి సుంకోజు దామోదర్ చారి అల్లాడి వెంకటి చింతల స్వామి చింతల యాదగిరి దోమకొండ యాదగిరి దండు శివకుమార్ దారం సంతోష్ పోచమ్మల శ్రీనివాస్ తో పాటు బీసీ సంఘం పెద్దలు మెట్టు గంగారం పోచమ్మల గణేష్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కిష్టాపురం రామకృష్ణ చారి ఉపాధ్యక్షులు పూనా రవీందర్ చారి కోశాధికారి మైలవరం వేణుమాధవ్ చారి ఉప కార్యదర్శి మద్దూరి నవీన్ చారి మరియు గౌరవ అధ్యక్షులు ఏ లక్ష్మీనారాయణ చారి నక్క రమేష్ చారి యాడారం రమేష్ చారి గుడికాందుల రవి చారి వనపర్తి రమేష్ చారి కే భూమయ్య చారి కే శ్రీనివాస చారి సంతోష్ చారి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లిన రామాయంపేట జర్నలిస్టులు

రామాయంపేట(శుభోదయం న్యూస్):



జర్నలిస్ట్ ల సమస్యల సాధనకు టీయుడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన మహా ధర్నాకు బుధవారం రామాయంపేట నుండి భారీగా జర్నలిస్టులు తరలి వెళ్లారు.ఉదయం 7 గంటలకు రామాయంపేట ప్రెస్ క్లబ్ నుండి బయలుదేరి హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల కార్యాలయంకు తరలి వెళ్లి ధర్నాలో పాల్గొననున్నారు.రామాయంపేట నుండి తరలి వెళ్లిన వారిలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ తాళ్లపల్లి రమేష్ గౌడ్,రాగి లింగం, భైరవరెడ్డి అస్గర్,తుజాల శ్రీనివాస్ గౌడ్,బోయిని రాజు రాచపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా హిమబిందు శ్రీశైలం యాదవ్ నామినేషన్

## -కిష్టాపూర్ నుండి అధిక సంఖ్యలో మహిళలు యువత గ్రామస్తులతో భారీ ర్యాలీ

## -మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి నామినేషన్ దాఖలు

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి శ్రీమతి చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజు మంగళవారం నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వద్ద సమర్పించారు.నామినేషన్ దాఖలు కార్యక్రమానికి చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజు తో పాటు మాజీ సర్పంచ్ పిట్ల పోచయ్య,మాజీ వార్డు సభ్యులు గ్రామంలోని పెద్దలు,యువకులు, మహిళలు,స్థానిక నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజు మాట్లాడుతూ....తమ కుటుంబం రాజకీయంగా మంచి అనుభవం కలిగి ఉండటంతో పాటు గ్రామ ప్రజలతో నిబద్ధతతో పని చేస్తూ ఎల్లప్పుడూ అందరి కోసం అందుబాటులో ఉంటానని తన భర్త చుక్క శ్రీశైలం ముదిరాజు గరామంలో ప్రతి ఒక్కరికీ అండగా నిలిచే నాయకత్వం అని ప్రజలు నమ్మినందుకు కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచుగా సేవ చేసే అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు.కిష్టాపూర్ గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అన్ని వర్గాల ప్రజలు తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు.ఈ నామినేషన్



కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిట్ల పోచయ్య, వార్డు సభ్యులు నాయకులు, గ్రామస్తులు, ప్రజలు అభిమానులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని చుక్క హిమబిందు శ్రీశైలంకు తమ మద్దతును తెలియజేశారు.అంతకు ముందు కిష్టాపూర్ నుంచి తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయం నామినేషన్ కేంద్రం వరకు సుమారు మూడు వందల మంది ఆటోల్లో,కార్లలో బైక్ పై భారీ ర్యాలీ ఊరేగింపుగా ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి మద్దతు ప్రకటించారు.

# తెలంగాణ మలి దశ తొలి ఉద్యమ అమరుడు శ్రీకాంతాచారి చిత్రపటానికి ఘనంగా నివాళులు

**టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):



తెలంగాణ మలిదశ తొలి ఉద్యమకారుడు అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ ఆధ్వర్యం లో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రామగుండం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమం లో అమరుడు అయిన కాసోజు శ్రీకాంతాచారి చిత్ర పటానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో మొదటి ఆత్మ త్యాగి కాసోజు శ్రీ కాంతచారి 3 డిసెంబర్ 2009 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయం. అని అన్నారు. నల్గొండ జిల్లా మోత్కూరు మండలం పొడి చేడు గ్రామానికి చెందిన సాధారణ కుటుంబం లో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే చలాకీగా, సమాజసేవ లో ముందుండే వాడనీ స్థానికంగా చదువులు పూర్తి చేసిన తర్వాత హైదరాబాద్ కు వెళ్ళి విద్యార్థి నాయకుడిగా చురుకైన పాత్ర పోషించాడు అన్నారు. 2009 లో కేసీఆర్ అమరణ దీక్ష, ఉద్యమ కారులపై జరిగిన దమనకాండ చూసి కలత చెందిన శ్రీకాంత చారి, నవంబర్ 29న ఎల్బీ నగర్ లో జరిగిన నిరసనలో తనపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తీవ్ర గాయాలతో ఐదు రోజుల పాటు పోరాడి డిసెంబర్ 3, 2009న మరణించాడనీ తెలిపారు. చివరి నిమిషం వరకు కూడా "జై తెలంగాణ" అని నినదిస్తూ ఉద్యమంపై అంకితభావాన్ని చూపించిన శ్రీకాంతచారి యొక్క త్యాగం తెలంగాణ ప్రజల్లో ఉద్యమ జ్వాలను మరింత రగిలించిన ఘట్టంగా నిలిచిందని ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో శాశ్వత అమరుడిగా నిలిచిపోయాడనీ ఈలాంటి మహోన్నత మైన వ్యక్తి శ్రీకాంతాచారిని స్మరించు కోవడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ ,పార్టీ రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప, పార్టీ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగారపు శివకృష్ణ, నాయకులు బొమ్మ శ్రావణ్ కుమార్ గౌడ్, ఆయన బాలసాని కొమురయ్య గౌడ్, గంధం పూషాలు, రాధా, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# గోన శ్యాంసన్ రాజు ఆధ్వర్యంలో పాస్టర్లకు దుస్తుల పంపిణీ





**క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాస్టర్ల ఆత్మీయ కలయిక గోన శ్యాంసన్ రాజు కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు అధ్యక్షుడు**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

పరిశుద్ధ క్రిస్మస్ మాసాన్ని పురస్కరించుకుని రసూల్పుర, అన్నానగర్ లోని సుక్కోతు గాస్పల్ చర్చ్ లో ఐక్య క్రిస్మస్ వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్యాంసన్ రాజు ఫౌండేషన్ అధ్యక్షులు గోన శ్యాంసన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవ,డా. వై.ఎలీషా క్రిస్మస్ వర్తమానం అందించారు. సర్వమానవాళిని పాప మరణం నుండి కాపాడుటకు దేవదేవుడు దీనుడై పశుపాకలో జన్మించి, శ్రమించి, మరణించి, తిరిగి లేచి మనకు నిత్యజీవాన్ని అందించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్.రెవ. జన్ను ప్రవీణ్ కుమార్ సమకూడిన పాస్టర్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు అందించారు. రెవ.జె.యేసురత్నం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం శ్యాంసన్ రాజు గారు దైవజనులందరికీ దుస్తులను (సఫారీ) పంపిణీ చేసారు. పాస్టర్ల క్షేమం కోసం తాను వ్యక్తిగతంగా ప్రత్యేక ఆర్థిక నిధిని ఏర్పాటు చేస్తానని, పాస్టర్ల కుటుంబాలు బాగుంటేనే సంఘాలు, కుటుంబాలు బాగుంటాయని అన్నారు. అనంతరం శాంసన్ రాజు గారు ఏర్పాటు చేసిన ప్రేమవిందులో పాస్టర్లు అందరు పాలుపంచుకున్నారు.

# నామినేషన్లను పరిశీలించిన ఎన్నికల పరిశీలకురాలు భారతి లక్నత్ నాయక్

రామాయంపేట(శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నాడు స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పరిశీలనను ఎన్నికల పరిశీలకురాలు భారతి లక్నత్ నాయక్ ఐఏఎస్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల పరిశీలకులు గమనించి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా నామినేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని మండల అధికారులను ఆదేశించారు.ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా జరిగేంతవరకు మండల అధికార యంత్రాంగం పటిష్టంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శాజీలోద్దీన్,తహసీల్దార్ రజనీకుమారి రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భవిత పాఠశాలలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం


రామాయంపేట(శుభోదయం న్యూస్):




మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని భవిత పాఠశాలలో బుధవారం నాడు ప్రపంచ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రకాల దివ్యాంగుల పిల్లలకు వివిధ రకాల ఆటలు పాటలు పాడించటం జరిగిందని మండల ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.ఇందులో మెత్తం15 మంది దివ్యాంగుల తల్లిదండ్రులు పిల్లలను పాడించడం జరిగిందని అలాగే మ్యూజికల్ చైర్ గేమ్ ఆడించడం జరిగిందన్నారు.బాల్ ను బుట్టలో వేయడం మరియు రన్నింగ్ సాంగ్స్ పాడించడం జరిగిందన్నారు.భవిత కేంద్రంలో క్యారం బోర్డు కూడా వారికి ఆడించడం జరిగిందన్నారు.తదనంతరం మండల విద్యాధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా మొదటి రెండవ బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ కనకరాజు గౌతమి మంగ ఎమ్మార్సీ సిబ్బంది సంతోష్ కంప్యూటర్ ఆపరేటర్.శంకర్ సీఆర్పీ రజిత తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఖరారు.. మిగిలింది పోరు

పాపన్నపేట మండలం, రిపోర్టర్ ఎం రవీందర్ (శుభోదయం న్యూస్):




లెక్క తేలింది ఇక పోరుకు సై.. పలు పంచాయతీలో ద్విముఖం, త్రిముఖం, బహుముఖం పోటీ 6 పంచాయతీలు ఏకగ్రీవం రాజుకున్న ఎన్నికల వేడి ఊపందుకోనున్న ప్రచారం పల్లె సంగ్రామం సందర్భంగా మొదటి విడతలో నిర్వహించనున్న ఎన్నికల ప్రక్రియ చివరి అంకానికి చేరుకుంది. నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం బుధవారం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికల బరిలో మిగిలిన వారెవరో లెక్క తేలింది. మండలంలోని 40 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆయా గ్రామపంచాయతీలో అభ్యర్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారంతో ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాతో పాటు వారికి గుర్తులు కేటాయిస్తూ ఎన్నికల అధికారులు వివరాలు వెల్లడించారు. ఎప్పుడు నుంచి ప్రచారం ఊపందుకోనుంది. ఎన్నికల ప్రచారంతో పల్లెల్లో రాజకీయ వేడి రాజుకోనుంది. జనరల్ స్థానాల్లో పోటీ రసవత్తరంగా మారనుంది సర్పంచి పదవిని కైవసం చేసుకోవడానికి పావులు కదుపుతున్నారు. ఎన్నికలపై ఇంకా వారం రోజుల సమయమే ఉంది. ఫలితాలు ఎలా ఉంటాయోనని ఓటర్లు కూడా ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. రాజకీయ పార్టీ నేతల ఉపసంహరణ చేయడానికి చేసిన ప్రయత్నాలు కొన్ని పంచాయితీలో విఫలమయ్యాయి.40 గ్రామపంచాయతీలకు 6 జీపీలు ఏకగ్రీవం మండలంలో 40 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 6 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. నామాపూర్, మల్లంపేట్, కందిపల్లి, అమ్రియా తాండ, యూసుఫ్ పేట్, లక్ష్మీ నగర్, గ్రామాల్లో సర్పంచి, వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ద్విముఖం, త్రిముఖ, చతుర్ముఖ పోటీ పలు పంచాయితీల్లో ద్విముఖ,త్రిముఖ, చతుర్ముఖ పోటీ నెలకొంది మెజారిటీ గ్రామాల్లో అధికార పార్టీ నాయకుల మధ్య పోటీ నెలకొంది. పాపన్నపేటలో కాంగ్రెస్ నుంచి ప్రధానంగా ఇద్దరు పోటీ పడుతున్నారు. ఎక్కువ ఓటర్లు ఉన్న పంచాయతీలో ఇది తంతు నెలకొంది. పార్టీ రహితంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ నేతల ప్రమేయం కాదన లేనిది. ఇదిలా ఉంటే ఒకే పార్టీ నుంచి పలువురు పోటీ పడుతుండడంతో ఎవరు గెలిచినా మన గూటి పక్షులే కదా అన్న భావన కూడా ముఖ్య నేతల్లో నెలకొంది.దావత్ లు షురూ.. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో తడి పొడి దావతులు ప్రారంభమయ్యాయి. నిశి రాత్రిలో నిషాను తలకెక్కిస్తున్నారు.తమకు ఓటు వేయాలని వేడుకుంటున్నారు.5 నుంచి 10 ఓట్లుఉన్న వారి కుటుంబాలపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. పల్లె పోరు కావడంతో బలగం.. బలం.. కులాలపై ఎన్నికలు సాగుతున్నాయి. రిజర్వేషన్ల లోని మెజారిటీ స్థానాలు తక్కువ ఖర్చుతోనే బయటపడే వీలుండంగా జనరల్ స్థానాల్లోని డబ్బుల పంపిణీకి తెగ తీసి అవకాశం నెలకొంది. ఏది ఏమైనప్పటికీ మంచిని గెలిపించి.. పల్లెకు పండుగ చేద్దామని గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు కంకణబద్ధులై ఉన్నారు. మరో వారం రోజులు వేచి చూడాల్సిందే. ఎవరికి పట్టం కట్టబెడతారని.

## దివ్యాంగ విద్యార్థులను ఆదరించండి జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము




**జగిత్యాల :** దివ్యాంగ విద్యార్థులను ఆదరించాలని వారందరిని దేవుడిచ్చిన ప్రసాదంగా భావించాలే తప్ప భారంగా భావించరాదని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు. స్థానిక భవితా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఈ. వో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సహించి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని వారన్నారు. పి.ఆర్.టి.యు.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు మాట్లాడుతూ దివ్యాంగులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతి విభాగాల్లో ఎదగాలన్నారు. దివ్యాంగుల దినోత్సవం ముఖ్య ఉద్దేశము దివ్యాంగులను గౌరవించి వారి అవసరాలను తీర్చి సమాన హక్కులు కల్పించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు చేయాలన్నారు. ఈసందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఐ.ఆర్.ఈ.పిలు రాజేందర్, రాజబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ‘చాలా ఏళ్లుగా ఉన్న కోరిక తీరింది’.. వెంకటేశ్



టాలీవుడ్ హీరో విక్టరీ వెంకటేశ్ ఈ ఏడాది సంక్రాంతికి బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ టాలీవుడ్ ఆడియన్స్‌ను అలరించింది. అయితే సంక్రాంతి వస్తున్నాం హిట్ తర్వాత వెంకీ మామ ఇటీవలే మరో మూవీని ప్రకటించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ డైరెక్షన్‌లో ఆయన నటిస్తున్నారు. మరోవైపు వచ్చే ఏడాది సంక్రాంతి సీజన్‌లోనూ వెంకీ మామ సందడి చేయనున్నారు. అనిల్ రావిపూడి-మెగాస్టార్ చిరంజీవి కాంబోలో వస్తోన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రంలో కనిపించనున్నారు. ఈ మూవీలో ఓ కీలక పాత్రలో వెంకీమామ నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు షూటింగ్‌కు సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు హీరో వెంకటేశ్. మనశంకర వరప్రసాద్ చిత్రంలో నా పాత్ర షూటింగ్ ముగిసిందని ట్వీట్ చేశారు. వెంకటేశ్ తన ట్వీట్‌లో రాస్తూ..’మనశంకరవరప్రసాద్ మూవీ కోసం ఈరోజు నా పాత్రను ముగించా. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం. నాకు ఇష్టమైన మెగాస్టార్‌తో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రం నాకు ఎన్నో అందమైన జ్ఞాపకాలను మిగిల్చింది. ఎన్నో రోజులుగా మెగాస్టార్ చిరంజీవితో స్క్రీన్ పంచుకోవాలనే కోరిక ఉండేది. చివరికీ ఈ ప్రత్యేక చిత్రం కోసం అనిల్ రావిపూడి మమ్మల్ని ఒకచోట చేర్చినందుకు చాలా సంతోషంగా ఉంది. 2026 సంక్రాంతిని మీ అందరితో థియేటర్లలో చూసేందుకు వేచి ఉండలేకపోతున్నా’ అంటూ పోస్ట్ చేశారు. కాగా.. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద పోటీపడనుంది.

# 18 కిలోలు తగ్గాను.. నచ్చకపోతే క్షమాపణలు చెబుతా




“నేను ఇండస్ట్రీకి వచ్చి పద్దెనిమిదేళ్లు అయింది. నా నటన గురించి ఇప్పటివరకు నెగెటివ్ కామెంట్స్ రాలేదు. ‘సైక్ సిద్ధార్థ’ సినిమా నచ్చకపోతే ప్రెస్‌మీట్ పెట్టి ప్రేక్షకులకు క్షమాపణలు చెబుతాను. ఒకవేళ ఫెయిల్ అయినా ఇక్కడే ఉంటూ సినిమాలు చేస్తాను. గెలిచేవరకు ప్రయత్నిస్తూనే ఉంటాను” అన్నారు శ్రీ నందు. వరుణ్ రెడ్డి దర్శకత్వంలో శ్రీ నందు, యామినీ భాస్కర్ జోడీగా నటించిన చిత్రం ‘సైక్ సిద్ధార్థ’. రానా స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్‌పై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 12న రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శ్రీ నందు మాట్లాడుతూ%-% “ఈ చిత్రకథ ఇప్పుడున్న సొసైటీకి రిలేట్ అయ్యేలా, యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. దర్శకులు రాఘవేంద్రరావు, సాయిరాజేశ్, అనుదీప్‌గార్లు మా సినిమా చూసి, అభినందించారు. ఈ చిత్రం కోసం నేను పద్దెనిమిది కిలోలు తగ్గాను” అని చెప్పారు. “మా సినిమా అందర్నీ ఎంటర్‌టైన్ చేస్తుంది” అన్నారు వరుణ్ రెడ్డి. ‘‘చాలా గ్యాప్ తర్వాత నా సినిమా రిలీజవుతోంది. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను” అన్నారు యామినీ భాస్కర్.



# ‘అలాంటి వారిని కఠినంగా శిక్షించాలి’

## రష్మిక వార్నింగ్!

టెక్నాలజీ వచ్చాక ప్రతి పని మరింత సులభతరమైపోయింది. ఇప్పుడు మనం పూర్తిస్థాయి డిజిటల్ ఇండియాగా మారిపోయాం. దీంతో సాంకేతికత పెరిగే కొద్ది సవాళ్లు కూడా అదే స్థాయిలో రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో.. అంతే వేగంగా సమస్యలు కూడా తెచ్చిపెడుతోంది. ముఖ్యంగా ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఉద్యోగాలపై ప్రభావం మాత్రమే కాదు.. వ్యక్తిగత గోప్యతకు కూడా సవాల్‌గా మారింది. సినీతారలు ఫోటోలను ఇష్టమొచ్చినట్లుగా ఏఐతో ఏడిట్ చేసి నెట్టింట పోస్ట్ చేస్తున్నారు. వీటిలో మంచికంటే ఎక్కువగా అసభ్యకరమైన కంటెంట్ ఉంటోంది. వీటి బారిన ఇప్పటికే పలువురు అగ్ర సినీతారలు పడ్డారు. ఏఐని మంచి పనుల కోసం ఉపయోగించాలి కానీ.. ఎక్కువ శాతం దుర్వినియోగం చేయడానికే మొగ్గు చూపుతున్నారు. ?అలా చాలామంది సినీతారల ఫోటోలను మార్ఫింగ్ చేసిన సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేస్తున్నారు. ఇలా దుర్వినియోగానికి ఏఐని వాడుకోవడంపై రష్మిక మందన్నా రియాక్ట్ అయింది. ఏఐ అనే మన అభివృద్ధికి కోసమని.. అంతేకానీ అసభ్యతను సృష్టించడానికి కాదని ట్వీట్ చేసింది. మహిళలను లక్ష్యంగా చేసుకుని దుర్వినియోగానికి పాల్పడుతున్న కొంతమందికి నైతికత లేదని మండిపడింది. మనం నిజాన్ని సృష్టించినప్పుడు.. వివేచన అనేది గొప్ప రక్షణగా మారుతుందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. రష్మిక తన ట్వీట్‌లో రాస్తూ..’ ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోండి.. ఇంటర్నెట్ అనేది నిజానికి అద్దం లాంటిది కాదు.. అది ఏదైనా సృష్టించగలిగే ఓ కాన్వాస్. ఇకపై ఏఐ టెక్నాలజీని దుర్వినియోగానికి కాకుండా.. గౌరవప్రదమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించడానికి ఉపయోగించుకుందాం. ఇక్కడ మనం నిర్లక్ష్యం కంటే బాధ్యతగా వ్యవహరిద్దాం.. ప్రజలు మనుషుల్లా వ్యవహరించకపోతే.. అలాంటి వారికి కఠినమైన, క్షమించరాని శిక్షలు విధించాలి’ అంటూ పోస్ట్ చేసింది. ఇది కాస్తా నెట్టింట వైరల్ కావడంతో కొందరు నెటిజన్స్ రష్మికకు మద్దతుగా పోస్టులు పెడుతున్నారు.




# నాగబంధం క్లైమాక్స్ కోసమే అన్ని కోట్లా? విరాట్ కర్ణ-అభిషేక్ నామా భారీ ప్లాన్!

టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు తెరకెక్కించి వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్‌గా నిలిచిన వారిలో ఒకరు అభిషేక్ నామా. డెవిల్ తర్వాత ఈ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్ నుంచి వస్తున్న చిత్రం నాగబంధం అడ్వెంచరస్ మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ్ ఆలయాల్లో గుప్త నిధుల ఆవిష్కరణల స్ఫూర్తిగా వస్తోన్న ఈ చిత్రంలో పెదకాపు సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన విరాట్ కర్ణ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీ క్లైమాక్స్ ఇదివరకెన్నడూ లేని విధంగా చిత్రీకరిస్తున్నారట. తాజా టాక్ ప్రకారం ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ రామానాయుడు స్టూడియోస్‌లో నిర్మించిన అద్భుతమైన మైథలాజికల్ సెట్‌లో క్లైమాక్స్‌ను షూట్ చేస్తున్నారు. ఈ సీక్వెన్స్ కోసం ఏకంగా రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నారంటే విజువల్స్ ఏ రేంజ్‌లో ఉండబోతున్నాయో అర్థం చేసుకోవచ్చు. గ్లోబల్ యాక్షన్ అడ్వెంచరస్ కొరియోగ్రఫర్  ఈ హై ఆక్టేన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నభానటేశ్, ఐశ్వర్య మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, నిక్ స్టూడియోస్, తారక్ సినిమాస్ బ్యానర్లపై అభిషేక్ నామా, కిశోర్ అన్నపురెడ్డి, లక్ష్మి ఐరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్ స్టోరీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. నాగబంధం చిత్రాన్ని 2026లో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# తండ్రి పాత్రలో రవితేజ.. శివ నిర్వాణ మూవీ టైటిల్ ఇదేనట!

టాలీవుడ్‌లో కథను నమ్మి సినిమా చేసే డైరెక్టర్లలో ఒకరు శివ నిర్వాణ. చివరగా విజయ్ దేవరకొండతో కలిసి ఖుషి సినిమా తెరకెక్కించగా.. బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. అయితే ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలు మాత్రం అందుకోలేకపోయింది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయం అందుకోలేకపోయినా.. మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీ తర్వాత శివ నిర్వాణ టాలీవుడ్ యాక్టర్ రవితేజతో సినిమా చేస్తున్నాడంటూ ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. థ్రిల్లర్ జోనర్‌లో రాబోతున్న ఈ మూవీ 2026లో ప్రేక్షకుల ముందుకు రానుంది. మేకర్స్ ఈ చిత్రానికి ఇరుముడి టైటిల్‌ను పరిశీలిస్తున్నారని తాజాగా ఓ వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తన కూతురిని రక్షించుకునేందుకు ఎంతవరకైనా వెళ్లే తండ్రి చుట్టూ తిరిగే కథ నేపథ్యంలో ఈ మూవీ ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా ఫైనల్ కాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించనున్న ఈ చిత్రానికి కాంతార ఫేం అజనీశ్ లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. రవితేజ అంటే మాస్ అప్పీల్, ఎనర్జిటిక్ డ్యాన్స్, యాక్షన్, కామెడీ, రొమాన్స్..ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉంటాయని తెలిసిందే. అయితే రవితేజ ఈ సారి మాత్రం రూటు మార్చి థ్రిల్లర్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్, రవితేజ కాంబినేషన్‌లో ఇప్పటికే అమర్ అక్బర్ ఆంటోనీ చిత్రం వచ్చింది. మరోవైపు ఇదే ప్రొడక్షన్ హౌజ్‌లో ఖుషి మూవీ చేశాడు శివ నిర్వాణ. ఇక ఈ ఇద్దరినీ ట్రాక్‌పైకి తీసుకొస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ ఎలాంటి హిట్ అందుకుంటారో చూడాలి.

